teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 403 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 16 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## రాగల 4రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



తెలంగాణ బ్యూరో, జూన్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల నాలుగు రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రాయలసీమ నుంచి మధ్య బంగాళాఖాతం వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఏర్పడిన ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. ఈ క్రమంలో

మిగతా 2 లో




## రాష్ట్రంలో ఐఏఎస్‌ల భారీ బదిలీలు

### 20 మందిని బదిలీలూ, పోస్టింగులూ ఇస్తూ జీవో జారీ

హైదరాబాద్, జూన్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి పాలన ఆరు నెలలు దాటడంతో ప్రభుత్వం ఉన్నతాధికారుల్ని భారీగా బదిలీలూ, పోస్టింగులూ చేస్తూ జీవో నంబర్ 840ని జారీ చేసింది. మొత్తం 20 మంది అధికారులకు

మిగతా 2 లో



మంత్రి మల్లారెడ్డికి బిగుసుకుంటున్న

## "భూ కబ్జా" ఉచ్చు

### భూ కబ్జా ఆరోణపలతో కేసు నమోదు

### 32 గు. స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపనలు

తెలంగాణ బ్యూరో, జూన్ 15 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదైంది. భూ కబ్జా ఆరోణపలతో పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే మల్లారెడ్డి అల్లుడిపైనా కేసు నమోదైంది. మొత్తం 7 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ శేరి శ్రీనివాస్

మిగతా 2 లో



# చుక్క ముక్కల మనమే టాప్



### మూడో స్థానంలో ఆంధ్ర ప్రదేశ్

### అందుకే ఇక్కడ మాంసం ధరలకు రెక్కలు

### వేరేచోట్ల కిలో మటన్ 600 రూపాయలు

### మాంసం కోసం ఏడాదికి ఒక్కో వ్యక్తి 58 వేల రూపాయల ఖర్చు

### తేల్చి చెప్పిన ఎన్ హెచ్ ఎఫ్ ఎస్ సర్వే



తెలంగాణ బ్యూరో, జూన్ 15 (తీన్మార్ న్యూస్): ముక్కలేందే ముద్ద దిగదు కొందరు మాంసం ప్రియులకు.. నిత్యం మాంసం కూర ఉంటేనే లొట్టలు వేసుకొని తినేవాళ్లు ఎందరో. మందు తాగడంలోనూ మన రాష్ట్రం నెంబర్ వన్ అయితే మాంసం తినడంలోనూ నెంబర్ వన్ గానే నిలిచింది. సుక్క ముక్క తీసుకోవడంలో మనోళ్లే ముందు వరసలో నిలుస్తున్నరు. ఎన్ ఎఫ్ హెచ్ ఎస్ ఇటీవల చేసిన సర్వేలో మన దేశంలో మాంసాహారం తినడంలో తెలంగాణ రాష్ట్రం మొదటి వరుసలో నిలిచింది. ఆ తర్వాత మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉంది. తెలంగాణలో 98.7 శాతం,

మిగతా 2 లో

పేద "మద్యం" వ్యాపారులకే

# శిక్షలు.. జరిమానాలా..?

### పేద "మద్యం" వ్యాపారులకే చట్టాల అమలు..!

పెద్ద "మద్యం" వ్యాపార పిర్యాదులపై అధికారులు చూడరా

పరకాల, హన్మకొండలో బార్లపై చర్యలు శూన్యం

ప్రశ్నించిన మారపెల్లి క్రాంతి కుమార్ బిఎస్ఎన్ అధ్యక్షులు





పరకాల, జూన్ 15 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలో మారపెల్లి క్రాంతి కుమార్ బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ పత్రికా ప్రతినిధితో మాట్లాడుతూ మద్యపానం, ధూమ-పానం, కల్తీ మద్యం, వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మద్యపానం, పొగతాగడం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినా కూడా ముఖ్యంగా యువత వీటికి బానిసగా మారి వారి జీవితాన్ని నాశనం

మిగతా 2 లో

## బీర్లను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

### అశించిన స్థాయిలో విధులు

### నిర్వహించడం లేదని కమిషన అసహనం వ్యక్తం

### రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ కమిషనర్ ఈ శ్రీధర్ ఆదేశాలు జారీ



హైదరాబాద్, జూన్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో కొత్త బీర్లు వస్తున్నాయనే ప్రచారం జోరుగా సాగింది. ఈ బీర్లపై నెట్టింట తీవ్ర స్తాయిలో విమర్శలు రావడంతో పాటు ఫన్నీ మీమ్స్ కూడా బాగా వైరల్ అయ్యాయి. అయితే, వాటిపై రాష్ట్ర సర్కార్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. ఇప్పట్లో కొత్త బీర్లను తీసుకురావడం లేదని పేర్కొనింది. అలాగే, మద్యం షాపుల నుంచి బీర్లను పక్కదారి పట్టించినా, ఎవరైనా ఎక్కువ ధరలకు అమ్మకాలు కొనసాగించిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ

మిగతా 2 లో

## జిల్లాల్లో అభివృద్ధి సమీక్ష సమావేశాలకు సర్కార్ నిర్ణయం

### ఇప్పటికే ఉమ్మడి జిల్లాలకు ఇన్‌చార్జ్ మంత్రులు నియామకం

### డీఆర్సీ మీటింగ్స్‌కు మినీ అసెంబ్లీలుగా గుర్తింపు



.. వివరాలు 2లో



## మహిళా సంఘాలకు 20 వేల కోట్ల రుణాలు

### అందించే లక్ష్యాన్ని పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం

### రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క

**మహిళా స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాది 20 వేల కోట్ల రుణాలు అందించాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు.**

హైదరాబాద్, జూన్ 15 (తీన్మార్ న్యూస్): గత ఏడాది కేవలం 15,400 కోట్ల రుణాలు ఇచ్చారని వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సర రుణ ప్రణాళికను సీతక్క శనివారం విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహిళా సంఘాలకు రూ. పది వేల లోన్ ఇవ్వాలంటేనే బ్యాంకులు భయపడేవన్నారు. ఇప్పుడు

మిగతా 2 లో



## ఈఆర్‌సీ తీర్పులపై కమిషన్లు వేయకూడదని తెలియదా

### అన్ని చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్కాం

### విద్యుత్ కొనుగోలు, ప్రాజెక్టుల నిర్మాణంపై స్పందించిన కెసిఆర్

### ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాసిన కెసిఆర్

హైదరాబాద్, జూన్ 15 (తీన్మార్ న్యూస్): విద్యుత్ కొనుగోలు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో అన్ని రకాల చట్టాలు, నిబంధనలు పాటిస్తూ ముందుకెళ్లామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాదిస్తూ ముందుకెళ్లామని చెప్పారు. ఈఆర్‌సీ సంస్థలు వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదన్న విషయం కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. కమిషన్ చట్టవిరుద్ధమని ప్రభుత్వానికి సూచించకుండా బాధ్యతలు స్వీకరించడం విరుద్ధమని

మిగతా 2 లో

## చట్టాలకు విరుద్ధంగా పోడు చేసే వారిపై కఠిన చర్యలు

### హెచ్చరించిన అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్, జూన్ 15 (తీన్మార్ న్యూస్): వ్యవసాయం పేరుతో పోడు చట్టాలకు విరుద్ధంగా పోడు భూములను సాగుచేసే వారిపై కఠిన చర్యలు తప్పవని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరించారు. పోడు రైతుల ప్రయోజనాలు

మిగతా 2 లో



## స్కూల్ బస్సులపై కొరడా ఝులిపిస్తున్న ఆర్టీఏ అధికారులు

### ఫిట్ నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో వరుస తనిఖీలు

### జిల్లా వ్యాప్తంగా 150 బస్సులపై కేసులు నమోదు

రంగారెడ్డి, జూన్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీఏ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. ఫిట్ నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సుల్లో వరుసగా తనిఖీలు చేస్తున్నారు. అయితే, గత మూడు రోజులుగా రంగారెడ్డి జిల్లాలో పాఠశాల బస్సులపై రవాణా శాఖ అధికారులు దాడులు కొనసాగుతున్నారు.

మిగతా 2 లో

## చుక్క.. ముక్కల మనమే టాప్

**మొదటి పేజీ తరువాయి**

ఆంధ్రప్రదేశ్ లో 98.25 శాతం మంది నాన్ వెజ్ తింటున్నట్లు పేర్కొంది. మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే ఈ రెండు రాష్ట్రాల్లో మాంసం ధరలు అధికంగా ఉన్నాయని తేల్చి చెప్పింది. మన రాష్ట్రంలో కిలో మటన్ 800 నుండి 1000 రూపాయలు ఉండగా అంతర్జాతీయ మార్కెట్లో 500-600 ధర పలుకుతోంది. ప్రతి ఏటా సగటున ఒక్కో వ్యక్తి మాంసం కొనుగోలుకు 58 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వారి సర్వేలో తేలగా, మాంసం తినడంతో కొలెస్ట్రాల్ పెరిగిపోయి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యులు చెబుతున్నా మన రాష్ట్రంలో మాత్రం మాంసం ప్రియులు నాన్ వెజ్ తినడం పెరుగుతుందే తప్పా తగ్గడం లేదు..

## మంత్రి మల్లారెడ్డికి బిగుసుకుంటున్న "భూ కబ్జా" ఉచ్చు

**మొదటి పేజీ తరువాయి**

ఈ కేసు పెట్టారు. మల్లారెడ్డి, ఆయన అల్లుడూ కలిసి 32 గుంటల స్థలాన్ని కబ్జా చేశారనీ ఆయన ఆరోపించారు. తమ స్థలంలో నిర్మాణాలను మల్లారెడ్డి కూల్చేశారని కంప్లైంట్‌లో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మల్లారెడ్డి చుట్టూ భూ కబ్జా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తాను ఏ తప్పూ చెయ్యలేదని ఆయన అంటున్నా పరిస్థితులు మాత్రం ఆయనకు అనుకూలంగా లేవనే టాక్ వినిపిస్తోంది. ఏ క్షణమైనా ఆయన్ని పోలీసులు అరెస్టు చేస్తారనే వాదన వినిపిస్తోంది. ఐతే మల్లారెడ్డి ముందస్తు బెయిల్ కోసం అప్లై చేసుకుంటారా లేక అరెస్టై చట్టపరంగా తేల్చుకుంటారా అనేది చర్చనీయాంశం. కాంగ్రెస్ ప్రభుత్వం తమ నేతలపై ఇలాంటి కుట్ర పూరిత కేసులు నమోదు చేయిస్తోందని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇలా ఈ అంశం తెలంగాణ రాజకీయాల్లో కాక రేపుతోంది.

## బీర్లను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ కమిషనర్ ఈ శ్రీధర్ ఆదేశాలు జారీ చేశారు. ఆబ్కారీ భవన్‌లో అన్ని జిల్లాల డీసీలు, ఏసీలతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీలు, ఏసీలు ఆశించిన స్థాయిలో విధులు నిర్వహించడం లేదని ఎక్సైజ్ కమిషనర్ ఈ శ్రీధర్ అసహనం వ్యక్తం చేశారు. కాగా, కొందరు అధికారులు స్థానికంగా ఉండటం లేదని సమాచారం వచ్చింది.. ఇక నుంచి అందరూ అందుబాటులో ఉండాలని రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ ఆదేశించారు. తెలంగాణలో బీర్ల కొరత ఉన్నట్టుగా జరుగుతున్న ప్రచారంపై ఎక్సైజ్ అధికారులు స్పందించాలని తెలిపారు. అడిషనల్ కమిషనర్ అజయ్, బ్రూవరీస్ కార్పొరేషన్ జీఎం అబ్రహం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణలో తాము 2014 నుంచి అత్యంత నాణ్యమైన బీర్లను ఉత్పత్తి చేస్తున్నామని లీ లాసన్స్ బ్రూవరీ తెలిపింది. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా, దినపత్రికల్లో వస్తున్న వార్తల్లో నిజం లేదని వెల్లడించింది.

## మహిళా సంఘాలకు 20 వేల కోట్ల రుణాలు

**మొదటి పేజీ తరువాయి**

మహిళా సంఘాలకు రూ. 20 లక్షల వరకు రుణాలు అందుతున్నాయన్నారు. మహిళా సంఘాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు ఐక్యతను అభివృద్ధిని సాధిస్తున్నమని సీతక్క తెలిపారు. పేదలకు పేదలే బంధువులుగా ఉంటారన్నారు. అందుకే పేదలకు ప్రభుత్వమే అండగా ఉండి అభివృద్ధి పథాన నిలపాలన్నదే మా సంకల్పమని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇంకా మహిళా సంఘాలు బల పడాలని మంత్రి సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలకే బ్యాంకర్లు వెళ్లి మహిళా సంఘాలకు లోన్లు ఇవ్వాలని ఆదేశించారు. తమ అవసరాలు తీరుస్తారనే విశ్వాసాన్ని బ్యాంకులు కల్పించాలన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. అందులో భాగంగా మహిళలకు ఉపాధి అవకాశాలను పెంచుతున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ స్టిచ్చింగ్ బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించామని పేర్కొన్నారు. పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాంలు విద్యార్థులకు అందించిన చరిత్ర మహిళా సంఘాల కే దక్కుతుందని కొనియాడారు. మహిళా సాధికారతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందంజలో ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘ సభ్యులకు జీవిత భీమా కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు. కుటుంబానికి భారం కాకుండా ప్రభుత్వమే పెండింగ్ లోన్లు చెల్లిస్తుందని స్పష్టం చేశారు. మహిళలు కొత్త ఉపాధి అవకాశాలు ప్రతిపాదించండి, బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వమని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ దేశానికి ప్రధానిగా సేవలందించారని గుర్తుచేశారు. సోనియాగాంధీ చొరవ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని సమాజం లో సగభాగమైన మహిళలు ఆనందంగా ఉండాలన్నారు. అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు.

## ఈఆర్‌సీ తీర్పులపై కమిషన్లు వేయకూడదని తెలియదా

**మొదటి పేజీ తరువాయి**

చెప్పారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్ ఏర్పాటు చేశారన్నారు. విద్యుత్ కొనుగోలు విషయంలో జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌కు కేసీఆర్ వివరణ ఇచ్చారు. ఈమేరకు కమిషన్‌కు 12 పేజీల లేఖ రాశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. కరెంటు సరిగా లేక లక్షలాదిగా వ్యవసాయ పంపుసెట్లు కాలిపోయిన పరిస్థితి. పారిశ్రామిక రంగంలో ప్రతి వారంలో కొన్ని రోజులు పవర్ హాలిడే ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంటు ఏమాత్రం సరిపోదు. తెలంగాణ విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్ఠానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం. అన్ని రకాల అనుమతులు పొంది ముందుకు పురోగమించడం జరిగింది. రాజకీయ కక్షతో తనను, అప్పటి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాల్జేయడానికే కమిషన్ వేశారు. మా ప్రభుత్వం గణనీయ మార్పుతో కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. మా మార్పును తక్కువ చూపించేందుకే ప్రభుత్వ ప్రయత్నాలు. పత్రికా విలేకఖరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరుపక్షాల మధ్య మధ్యవర్తిగా నిలిచి నిజాలు నిగ్గుతేల్చాలి. అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి నిర్ణయాలు వెల్లడించాలి. గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్లుంది. ఇప్పటికే నష్టం జరిగినట్లు.. ఆర్థిక నష్టాన్ని లెక్కిస్తున్నట్లు మీ మాటలు ఉన్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు. నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. మేం చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకుని వైదొలిగితే మంచిది. మీరు కమిషన్ బాధ్యల నుంచి వైదొలగాలని వినయపూర్వకంగా కోరుతున్నా అంటూ కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

## రాగల 4రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. అలాగే నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. అలాగే ఈ నెల 19 వరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## స్కూల్ బస్సులపై కొరడా ఝులిపిస్తున్న ఆర్టీఏ అధికారులు

**మొదటి పేజీ తరువాయి**

రాజేంద్రనగర్, మియాపూర్, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, ఉప్పల్ లో అధికారుల బృందం తనిఖీలు చేస్తున్నారు. విద్యార్థులను రవాణా చేసే స్కూల్ బస్సులపై రవాణా శాఖ సీరియస్ గా వ్యవహరిస్తుంది. పాఠశాల యజమానులకు ఆర్టీఏ చమటలు పట్టిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏ పాఠశాల బస్సు తిరిగినా తక్షణమే సీజ్ చేస్తున్నారు. ఇక, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 150 బస్సులపై ఆర్టీఏ అధికారులు కేసులు నమోదు చేశారు. అయితే, నూతన విద్యా సంవత్సరం ఈనెల 12నుంచి ప్రారంభం అయింది. స్కూల్స్, కాలేజీలు ఓపెన్ అయ్యాయి. స్టూడెంట్స్ ను తరలించేందుకు స్కూల్ బస్సులు రోడ్లపై పరుగులు పెడుతున్నాయి. వీటికి తప్పకుండా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాల్సిందే అని ఇప్పటికే ఆర్టీఏ అధికారులు చెప్పుకొచ్చారు.

# పేద "మద్యం" వ్యాపారులకే శిక్షలు.. జరిమానాలా..?

**మొదటి పేజీ తరువాయి**

చేసుకుంటున్నారు. మద్యం ప్రియుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని మద్యం వ్యాపారులు కల్తీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్నారు. ఇవి తాగిన మద్యం ప్రియులు తాగిన మైకంలో ఎలాంటి దారుణం చేయడానికి అయినా సిద్ధపడుతున్నారు.

అధికారులు మాత్రం తప్పులు జరుగుతున్న పెద్ద మద్యం షాపులపై అధిక ధరలు, కల్తీ, చట్ట విరుద్ధంగా జరుగుతున్న విషయాలపై పిర్యాదులు చేస్తున్నా కాలయాపన చేస్తూ, పిర్యాదు విషయమై అధికారులకు ఫోన్ చేసినా సెలవులో వున్న, రేపు మాపు వెళ్తా, చూద్దాం, అనే కుంటి సాకులు చెప్తూ మధ్య వ్యాపారుల మధ్య చిన్న, పెద్ద, వ్యాపారుల దగ్గర వ్యత్యాసాలు చూస్తున్నారు.

చట్టం అందరికీ సమానమే కానీ కొంతమంది అధికారులు మద్యం వ్యాపారులకు వారిచ్చే



మాముల్లకు ఆశ పడి ఉద్యోగ బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించడం లేదు. పరకాల ప్రోహిబిషన్ కార్యాలయం నుండి శాయంపేట, ఆత్మకూర్, మరియు ఇతర మండలాలకు నిషేధిత గుడుంబా కేంద్రాల మీద కేసులు, దాడులు చేసిన ఘటనలు అనేకం, ఈ విషయంలో ఎక్సైజ్ అధికారుల నిర్వహణ అభినందనీయం.కానీ చాలా వైన్ షాపులలో, బార్లలో కల్తీ మద్యం, అధిక ధరలకు విక్రయం, బార్ అండ్ రెస్టారెంట్ లో నిబంధనల ఉల్లంఘన అనే విషయాల పట్ల అనేక పిర్యాదులు వచ్చినా అటు వైపు మాత్రం చూసి చూడనట్లు, అధికారులు వ్యవహరిస్తున్నారు. కాబట్టి ఇప్పటికైనా మద్యం విషయాలపై వచ్చిన పిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.

## రాష్ట్రంలో ఐఏఎస్ ల భారీ బదిలీలు

**మొదటి పేజీ తరువాయి**

బదిలీలూ, పోస్టింగులూ ఇస్తూ జీవో జారీ చేశారు సీఎస్ శాంతి కుమారి.

1. పెద్దపల్లి కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్, ముజమ్మిల్ ఖాన్, ఐ.ఎ.ఎస్(2017)ను ఖమ్మం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్‌గా నియమించారు. వైస్ వి.పి.గౌతమ్, ఐ.ఎ.ఎస్(2014) బదిలీ అయ్యారు.
2. మంచిర్యాల కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ బాదావత్ సంతోష్ ఐఏఎస్ (2016), నాగర్ కర్నూల్ కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ పి.ఉదయ్ కుమార్, ఐఏఎస్ (2016) బదిలీ అయ్యారు.
3. ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ ఝూను, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా నియమించారు. వైస్ అనురాగ్ జయంతి, ఐఏఎస్(2015) బదిలీ అయ్యారు.
4. అనురాగ్ జయంతి ఐఏఎస్ (2015)ని కరీంనగర్ కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమించారు. వైస్ శ్రీమతి పమేలా సత్పతి, ఐఏఎస్ (2015) బదిలీ అయ్యారు. మొత్తం 20 మంది అధికారులకు బదిలీలూ, పోస్టింగులూ ఇస్తూ.. జీవో జారీ చేశారు సీఎస్ శాంతి కుమారి.
5. నిర్మల్ కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఆశిష్ సంగ్వాన్ ఐఏఎస్ (2016), కామారెడ్డి కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ జితేష్ వి.పాటిల్, ఐఏఎస్ (2016) బదిలీ అయ్యారు.
6. జితేష్ వి.పాటిల్, ఐఏఎస్ (2016), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. శ్రీమతి ప్రియాంక ఆలా, ఐఏఎస్ (2016) బదిలీ అయ్యారు.
7. వికారాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రాహుల్ శర్మ, ఐఏఎస్ (2017), జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ భవేష్ మిశ్రా, ఐఏఎస్ (2015)గా బదిలీ అయ్యారు.
8. హన్మకొండ కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్ శ్రీమతి సిక్తా పట్నాయక్, ఐఏఎస్ (2014), నారాయణపేట కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ కోయ శ్రీ హర్ష, ఐఏఎస్ (2018) బదిలీ అయ్యారు.
9. కోయ శ్రీహర్ష(2018) పెద్దపల్లి కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ ముజమ్మిల్ ఖాన్, ఐఏఎస్(2017)గా బదిలీ అయ్యారు.
10. వరంగల్ కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్ శ్రీమతి పి.ప్రవీణ, ఐ.ఎ.ఎస్(2016), హన్మకొండ కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ శ్రీమతి సిక్తా పట్నాయక్, ఐ.ఎ.ఎస్(2014) బదిలీ అయ్యారు.
11. ఖమ్మం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), బుదుమజ్జి సత్యప్రసాద్, ఐఏఎస్ (2018), జగిత్యాల కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ శ్రీమతి ఎస్.కె.యాస్మిన్ బాషా, ఐఏఎస్ (2015) బదిలీ అయ్యారు.
12. శ్రీమతి బి.విజయేంద్ర, ఐ.ఎ.ఎస్ (2006), టి.ఆర్ అండ్ బి శాఖ ప్రత్యేక కార్యదర్శి, మహబూబ్ నగర్ కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్ గా నియమితులయ్యారు, వైస్ శ్రీ జి.రవి, ఐ.ఎ.ఎస్ (2015) బదిలీ అయ్యారు.
13. నాగర్ కర్నూల్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కుమార్ దీపక్, ఐఏఎస్ (2018), మంచిర్యాల కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ గా నియమితులయ్యారు, వైస్ శ్రీ బాదావత్ సంతోష్ ఐఏఎస్ (2016)గా బదిలీ అయ్యారు.
14. భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ (2017), వికారాబాద్ కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్ గా నియమితులయ్యారు, వైస్ నారాయణరెడ్డి, ఐఏఎస్ (2015) బదిలీ అయ్యారు.
15. నారాయణరెడ్డి, ఐఏఎస్ (2015) నల్గొండ కలెక్టర్ %డ% జిల్లా మేజిస్ట్రేట్ గా నియమితులయ్యారు, వైస్ శ్రీమతి హరిచందన దాసరి, ఐఏఎస్ (2010) బదిలీ అయ్యారు.
16. ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి (2018), వనపర్తి కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ తేజస్ నందలాల్ పవార్, ఐఏఎస్ (2018)గా బదిలీ అయ్యారు.
17. తేజస్ నందలాల్ పవార్, ఐ.ఎ.ఎస్(2018), సూర్యాపేట కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ ఎస్.వెంకటరావు, ఐ.ఎ.ఎస్(2015) బదిలీ అయ్యారు.
18. వ్యవసాయ, సహకార శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఎం.సత్య శారదాదేవి ఐ.ఎ.ఎస్(2015), వరంగల్ కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. వైస్ శ్రీమతి పి.ప్రవీణ, ఐ.ఎ.ఎస్(2016) బదిలీ అయ్యారు.
19. దివాకర టీఎస్, ఐఏఎస్(2017), జగిత్యాల అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), ములుగు కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు, వైస్ ఇలా త్రిపాఠి, ఐఏఎస్(2017)గా బదిలీ అయ్యారు.
20. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీమతి అభిలాష అభినవ్(2018), నిర్మల్ కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు, వైస్ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్(2016)గా బదిలీ అయ్యారు.

## చట్టాలకు విరుద్ధంగా పోడు చేసే వారిపై కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలుగకుండా, అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ అధికారులు పోడు భూముల రక్షణకు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. అదే సమయంలో పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాలు సున్నిత పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, ఆపై క్రమశిక్షణ చర్యలకు గురికావద్దని హెచ్చరిక చేశారు. శనివారం సచివాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో పోడు భూముల సమస్యలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణి ప్రసాద్, అడిషనల్ సెక్రెటరీ ప్రశాంతి, డిప్యూటీ సెక్రెటరీ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోడు రైతుల హక్కులను కాపాడటంలోనూ, అదే సమయంలో అటవీశాఖ భూములను కాపాడే అధికారులకు రక్షణ కల్పించడంలోనూ ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతున్నదని మంత్రి సురేఖ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఏళ్లుగా పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వ్యవసాయం పేరుతో మార్గదర్శకాలకు, చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు చేపట్టాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లపై గిరిజనులు చేసిన దాడిని ఆమె ప్రస్తావించారు. ప్రజల ప్రయోజనాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తామో రాష్ట్ర అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణకు అంతే ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

## జిల్లాల్లో అభివృద్ధి సమీక్ష సమావేశాలకు సర్కార్ నిర్ణయం

తెలంగాణ బ్యూరో, జూన్ 15 (తీన్మార్ న్యూస్): జిల్లాల్లో డిస్ట్రిక్ట్ రివ్యూ కమిటీ (డీఆర్సీ) మీటింగ్స్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ హయాంలో జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశాలు నిర్వహించగా, ప్రత్యేక రాష్ట్రంలో గత బీఆర్ఎస్ సర్కార్ పదేండ్ల పాటు వాటిని పక్కనపెట్టింది. ఇప్పుడు వాటిని పునరుద్ధరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రస్తుతానికి 10 ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన డీఆర్సీ మీటింగ్స్ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలోనే విడుదల చేయనున్నట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. గతంలో డీఆర్సీ మీటింగులకు మినీ అసెంబ్లీ సమావేశాలుగా గుర్తింపు ఉండేది. జిల్లా పరిషత్ సమావేశాల్లో, ఎమ్మెల్యే స్థాయిలో పరిష్కారం కాని ప్రధాన సమస్యలు, వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న పనులు, కావాల్సిన నిధులపై ఇన్‌చార్జ్ మంత్రుల సమక్షంలో సమగ్రంగా చర్చించి సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే డీఆర్సీ మీటింగ్స్ అసలు లక్ష్యం. జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారుల సమక్షంలో డీఆర్సీ మీటింగ్స్ జరుగుతాయి. ఇందులో విద్య, వైద్యం, వ్యవసాయం, సాగు, తాగు నీరు, రోడ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమం వంటి ప్రధాన సమస్యలపై చర్చించి పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది. కలెక్టర్ల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఇన్‌చార్జి మంత్రి నోట్‌చేసుకుని సీఎం అధ్యక్షతన జరిగే కేబినెట్ మీటింగ్స్ లో చర్చించి పరిష్కరించే వీలుకలుగుతుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాల వారీగా ఇన్‌చార్జ్ మంత్రులను నియమించారు.

డీఆర్సీ మీటింగ్స్ తర్వాతే సీఎం జిల్లాల టూర్. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నది. అయితే అందులో దాదాపు మూడు నెలలు ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో డీఆర్సీ మీటింగులపై ప్రభుత్వం పెద్దగా దృష్టి పెట్టలేదు. ఇటీవల కోడ్ ముగియడం, పాలన పట్టాలెక్కడంతో జిల్లాలపై సీఎం రేవంత్ ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే జిల్లాల టూర్ కూడా ప్లాన్ చేస్తున్నారు. అయితే అంతకంటే ముందే డీఆర్సీ సమావేశాలు నిర్వహించి జిల్లాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు, ప్రజల ఇబ్బందులు, కావాల్సిన నిధులు వంటి వివరాలు ఇన్‌చార్జ్ మంత్రుల ద్వారా తెప్పించుకోవాలని సీఎం భావిస్తున్నారు. ఆ తర్వాత జిల్లాల పర్యటనలు, రివ్యూలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అనుకుంటున్నారు.

గతంలో మూడు నెలలకోసారి ఉమ్మడి ఏపీలో డీఆర్సీ మీటింగ్‌లను మినీ అసెంబ్లీ సమావేశాలుగా పిలిచేవారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి 3 నెలలకోసారి జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశాలు నిర్వహించేది. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అధ్యక్షతన జరిగే ఈ మీటింగుల్లో ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్ పాల్గొనేవారు. కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల ఆఫీసర్లు హాజరయ్యేవారు. ఆయా జిల్లాల్లోని సమస్యలు, పెండింగ్‌పనులు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉండేది. ఆ తర్వాత జరిగే మీటింగ్ లోపు ఈ సమస్యలు పరిష్కరించాలనే జవాబుదారీతనం అధికారుల్లో కనిపించేది. ఏదైనా సమస్య జిల్లా స్థాయిలో పరిష్కారం కాకపోతే ఇన్‌చార్జ్ మంత్రుల ద్వారా రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే వీలుండేది. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ సర్కార్ పదేండ్ల పాటు ఈ వ్యవస్థను పక్కనపెట్టింది.

## ఆసుపత్రుల్లోని ఖాళీ పోస్టుల భర్తీపై సర్కార్ దృష్టి

**ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధం**

**మెరుగైన సేవలు అందించేందుకు సర్కార్ నిర్ణయం**



హైదరాబాద్, జూన్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. ప్రతి వర్షాకాలం రాష్ట్రంలో డెంగీ, ఇతర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఎక్కువగా ఉంది. సమస్యను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు 531 భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనుంది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్ త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. అలాగే, వివిధ ఆసుపత్రుల్లో రోగులకు సేవలు అందించే స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్ఎస్ ఆర్‌బీ నోటిఫికేషన్ జారీ చేయనున్నది.

## జనగామ జిల్లాలోని బచ్చన్న పేటలో హై టెన్షన్

**భుత్వ భూమిలో రాత్రికి రాత్రే వెలిసిన గుడిసెలు**

**వెంటనే గుడిసెలు తీసివేయాలని హెచ్చరించిన అధికారులు**

**గుడిసెలు తీసి వేసే ప్రసక్తే లేదంటున్న గుడిసె వాసులు**







జనగామ, జూన్ 15 (తీన్మార్ న్యూస్): జనగామ జిల్లాలోని బచ్చన్న పేటలో హై టెన్షన్ వాతావరణం కొనసాగుతుంది. ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే గుడిసెలు వెలిశాయి. బచ్చన్నపేట మండల కేంద్రంలోని గోపాల్ నగర్ సర్వే నెంబర్ 174 లోని 8 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ గుడిసెలు వెలవడంతో వాటిని తొలగించడానికి భారీగా స్పెషల్ పార్టీ పోలీసులు మోహరించారు. గుడిసె వాసులతో ఏసీపీ అంకిత్ కుమార్ సంప్రదింపులు జరుపుతున్నారు. వెంటనే గుడిసెలు తీసివేయాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడిసెలు తీసి వేసే ప్రసక్తే లేదని గుడిసె వాసులు తేల్చి చెప్పారు. ప్రభుత్వం తమకు ఇంటి స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని గుడిసె వాసులు డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ భూమిలో అక్రమంగో గుడిసెలు వేసి అతిక్రమకు పాల్పడ్డారని ఏసీపీ పేర్కొన్నారు. తక్షణమే ఈ ప్రదేశాన్ని ఖాళీ చేయకపోతే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గోపాల్ నగర్ లోని సర్వే నెంబర్ 174 దగ్గర పోలీసులు మోహరించారు. ఎలాంటి సమస్య లేకుండా పరిష్కారం చేసుకోవాలని ఏసీపీ అంకిత్ కుమార్ చెప్పుకొచ్చారు. ఏదైనా ప్రాబ్లం ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మళ్లీ మొదటికొస్తున్న నీట్...

పేపర్ లీక్', 'మాల్‌ప్రాక్టీస్' ఆరోపణల నేపథ్యంలో నీట్–యూజీ 2024 పరీక్షను మరోసారి నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నుంచి ప్రతిస్పందనను కోరింది. 'పరీక్ష పవిత్రత ప్రభావితమైందని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది.' దీనిపై ఎన్టీయే సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. నీట్–యూజీ 2024, పేపర్ లీకైందని దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని పిటిషన్ ఆరోపించింది. పేపర్ లీకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు)ను ఉల్లంఘించిందని, ఇది న్యాయమైన పద్ధతిలో పరీక్ష జరగాలని కోరుకునే వారి ప్రయోజనాలను హరించిందని కోర్టు వెల్లడించింది. కౌన్సెలింగ్ ప్రక్రియపై స్టే విధించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాది మాథ్యూస్ జే నెడుంపర ధర్మాసనాన్ని కోరారు. ఈ పిటీషన్ ను కోర్టు తోసిపుచ్చింది. తదుపరి విచారణ జూలై 8వ తేదీకి వాయిదా వేసింది. 'కౌన్సెలింగ్ కొనసాగనివ్వండి, మేము కౌన్సెలింగ్‌ను ఆపడం లేదు' అని వెకేష్ బెంచ్ న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, అహ్సానుద్దీన్ అమానుల్లా వ్యాఖ్యానించారు. 'పరీక్ష పవిత్రత కోల్పోయిందని, అంటే కొన్ని రకాల సమస్యలు ఉన్నాయని వారు భావిస్తున్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. జూలై 8 లోగా దీనికి సమాధానం ఇవ్వమని ఎన్టీయే కోరింది. కానీ న్యాయస్థానం కౌన్సెలింగ్‌పై ఎటువంటి ఉపశమనం ఇవ్వలేద' అని ఫిజిక్స్ వాలా అన్నారు. నీట్ పరీక్షలో అవకతవకలపై పలు విద్యార్థి సంఘాలు వేర్వేరుగా ప్రదర్శనలు నిర్వహించాయి. భారత విద్యార్థి సమాఖ్య కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపింది. వందలాది మంది విద్యార్థులు ఈ నిరసనలో పాల్గొన్నారు. నీట్ లాంటి పరీక్షలు నిర్వహించేందుకు మరింత విశ్వసనీయమైన విధానం రావాలని ఎస్ఎఫ్ఐ సభ్యుడు మరియు జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు అవిజిత్ ఘోష్ అన్నారు. అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఓఖ్లాలోని ఎన్టీయే ప్రధాన కార్యాలయం ఎదుట ప్రదర్శన నిర్వహించింది. కేంద్రాల వద్ద భద్రతను పెంచడం, ప్రభుత్వ కేంద్రాల వద్ద పరీక్షల నిర్వహణ, ప్రభుత్వం నియమించిన ఇన్విజిలేటర్లను మోహరించడంతో సహా ఎన్టీయే నిర్వహించే అన్ని పరీక్షల్లో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నిరసనకారులు పిలుపునిచ్చారు. ఎన్టీయే జూన్ 5న నీట్–యూజీ 2024 ఫలితాలను ప్రకటించింది. 67 మంది అభ్యర్థులు 720 మార్కులు ఎలా సాధించారని విద్యార్థులు ప్రశ్నించారు. హర్యానాలోని ఒక కేంద్రం నుంచి ఆరుగురితో పాటు చాలా మంది టాపర్లుగా నిలిచారు. 2023లో 11.44 లక్షల మందితో పోలిస్తే ఈ సారి 13.16 లక్షల మంది అర్హత సాధించారు. ఆ కేంద్రం ప్రకటన అక్రమాలకు సంబంధించిన అనుమానాలను కలిగించింది. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్–అండర్ గ్రాడ్యుయేట్ (నీట్–యూజీ) పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్, ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తుంది. క్యాన్సిల్ చేస్తే పరీక్షకు ఉన్న గౌరవం, పవిత్రత దెబ్బతింటుందని, అలాగే కౌన్సెలింగ్ ప్రక్రియపై స్టేకు కూడా సుప్రీంకోర్టు నిరాకరించింది. పరీక్షపై వస్తున్న ఆరోపణలకు సమాధానాలు కావాలని ఎన్టీయేను ధర్మాసనం ఆదేశించింది. ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలపై వివరణ ఇవ్వాలంటూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఔం)కి నోటీసులు జారీ చేసింది. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఎందుకు కలపాల్సి వచ్చిందో జూన్ 6న విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎన్‌టీఏ వివరణ ఇచ్చింది. అలాగే పరీక్షలకు సంబంధించి వచ్చిన ఆరోపణలను ఎన్‌టీఏ ఖండించిందికొందరు అభ్యర్థులు పరీక్షా సమయం కోల్పోయినందున 1,563 మందికి అదనపు మార్కులు ఇచ్చినట్లు తెలిపింది. కొన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష ప్రారంభంలో ఆలస్యం జరిగిందని, దీంతో పరీక్షా సమయాన్ని కోల్పోయామంటూ కొందరు అభ్యర్థులు రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. అందువల్ల సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి, అధికారులతో చర్చించిన అనంతరం పరీక్షా సమయం కోల్పోయిన అభ్యర్థులకు అదనపు మార్కులు కేటాయించినట్లు ఎన్‌టీఏ పేర్కొంది. కామన్ లా అడ్మిషన్ టెస్టు సందర్భంగా పరీక్షా సమయం కోల్పోయిన విషయంలో, సుప్రీం కోర్టు సూచించిన ఫార్ములానే ఇప్పుడు కూడా వర్తింపజేసినట్లు తెలిపింది. అందువల్లే, విద్యార్థులకు 718, 719 వంటి మార్కులు వచ్చాయి. అలా అదనపు మార్కుల కారణంగా ఆరుగురు 720 మార్కులు సాధించారని తెలిపింది. అలాగే, ఫిజిక్స్‌లో ఒక ప్రశ్నకు రివిజన్ మార్కులు రావడం వల్ల మరో 44 మందికి 720 మార్కులు వచ్చాయని పేర్కొంది. పేపర్ లీక్ వంటిదేదీ జరగలేదని ఎన్‌టీఏ కొట్టిపారేసింది. "పరీక్ష నిర్వహణలో రాజీపడేది లేదు" అని పేర్కొంది. ఇతర అవకతవకలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. ఫలితాలను వీలైనంత త్వరగా విడుదల చేయడమే తమ విధానమని, ఈసారి 30 రోజుల్లోనే పూర్తి చేయగలిగామని ఎన్‌టీఏ పేర్కొంది. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో 67 మందికి టాప్ 1 ర్యాంక్ వచ్చింది. ఇది చాలా పెద్ద సంఖ్య. జూన్ 4న నీట్ ఫలితాలు విడుదలైన తర్వాతి నుంచి పరీక్ష నిర్వహణ సక్రమంగా లేదంటూ అనేక వాదనలు తెరపైకి వచ్చాయి. వైద్య విద్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్షే (ఎంట్రన్స్ టెస్ట్) ఈ నీట్. నీట్‌లో మొదటి ర్యాంకు సాధించిన 67 మందిలో ఆరుగురు, హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రంలో పరీక్ష రాశారు. ఎన్ని ప్రశ్నలకు, ఎన్ని మార్కులనే లెక్కలకు అంతుచిక్కని రీతిలో కొందరు విద్యార్థులు మార్కులు సాధించారు. అయితే, ఈ వాదనలను నీట్ పరీక్ష నిర్వహించే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' ఖండించింది. పరీక్ష పేపర్ లీక్, లేదా పరీక్ష నిర్వహణ ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న వాదనలను తోసిపుచ్చింది. సకాలంలో పరీక్ష పేపర్ అందని కొందరు విద్యార్థులకు మాత్రమే అదనపు మార్కులు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. కానీ, మళ్లీ పరీక్ష నిర్వహించాలంటూ కొందరు విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయమై దేశవ్యాప్తంగా పలుచోట్ల న్యాయస్థానాల్లో కేసులు కూడా నమోదయ్యాయి.

# జడ్పీహెచ్ఎస్ కుర్రారం లో ఉచిత యూనిఫామ్స్ పంపిణి



రాజాపేట, జూన్ 15(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రభుత్వం వారు ప్రభుత్వ పాఠశాలలలో అమలు చేయబడుతున్న అద్భుతమైన పథకాలలో ఒకటైనటువంటి ఉచిత ఏకరూప దుస్తులు (యూనిఫామ్) లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి. కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఏ ప్రైవేటు పాఠశాలకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు ఉచిత ఏకరూప దుస్తులు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అలాంటి మరెన్నో సదుపాయాలు కల్పిస్తున్నందున పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి మీ సదుపాయాలన్నీ ఉపయోగించుకొని నాణ్యమైన విద్యను అందుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బి పరమేష్, బీ కరుణ, ఎస్ రాజు, వి లక్ష్మీ, సామ్రాజ్యం, ఈ.సుజాత, కే కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం కోసం ప్రగతి కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ

**– పట్నం నుండి యాదాద్రి వరకు పాదయాత్ర చేపట్టిన టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్**

**– చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడంతో పాదయాత్ర**



ఇబ్రహీంపట్నం, జూన్ 15(తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తన మొక్కు తీర్చుకోవడానికి టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ ఇబ్రహీంపట్నం నుండి యాదగిరిగుట్ట యాదాద్రి వరకు పాదయాత్ర చేపట్టారని తెలుగుదేశం పార్టీ తెలంగాణ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు బక్క నరసింహులు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని సింహగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నుండి టీటీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ పలువురు టిడిపి నాయకులతో కలిసి తన మొక్కు తీర్చుకోవడానికి యాదగిరిగుట్ట వరకు పాదయాత్ర చేపట్టగా శనివారం ఉదయం స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్క నరసింహులు, టిడిపి భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి కృష్ణమా చారి మొత్తంగా 70 కిలోమీటర్ల మేర చేస్తున్న పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్ర ప్రారంభంలో సాగర్ జాతీయ ప్రధాన రహదారి పై గల స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ మాట్లాడుతూ ముందుగా తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపడితే ఇబ్రహీంపట్నంలోని శ్రీ సింహగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి యాదగిరిగుట్ట



వరకు పాదయాత్ర చేస్తానని మొక్క మొక్కినట్టు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో తాను పాదయాత్ర చేపట్టాలని ఇందులో అనేకమంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని పాదయాత్రను దిగ్విజయం చేస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజార్టీతో ఆంధ్ర రాష్ట్రంలో అధికారం చేపట్టిందని, రెండు తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి జరగాలంటే అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే గాక ప్రపంచంలోనే కంప్యూటర్ సాంకేతిక రంగంలో ముందు ఉంచారని, పేద ప్రజల బతుకులు బాగాపడడానికి అనేక సంక్షేమ పథకాలతో వెలుగులు నింపారని కొనియాడారు. వైసీపీ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, చంద్రబాబును అడ్డుకోలేక అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టిన చంద్రబాబు భయపడలేదని, తిరిగి మరింత గుండె నిబ్బరంతో పనిచేసి తిరుగులేని మెజారిటీతో తెలుగుదేశం జెండా ఎగురవేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ధర్మంగా న్యాయంగా పాలించే పార్టీ అని, అన్ని రంగాల్లో అభివృద్ధి, ప్రగతి సాధించాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు రావుల వీరేశం, పట్నం మున్సిపల్ అధ్యక్షులు జక్క రామ్రెడ్డి, ఎస్సీ సెల్ కార్యదర్శి ఒంగాళ కృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు పల్సం బుచ్చయ్య, టిడిపి నాయకులు చక్రధర్, వీరచారి, కానాపురం దాసు వెంకటేష్ గౌడ్, ఇంద్రాజీ, నక్క మహేందర్, రవి నాయక్, లక్ష్మణ్ గౌడ్, బిక్షపతి, శ్రీనివాసచారి, వెంకటరెడ్డి, ప్రభాకర్, భాస్కర్, యుగంధర్, గౌతమ్, కళ్యాణ్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**– కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**





ఆత్మకూర్, జూన్ 15(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మక్తల్ నియోజకవర్గం అమరచింత మండల కేంద్రంలో శనివారం రోజు తాసిల్దార్ కార్యాలయంలో 49 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచులకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి గీత సెల్ రాష్ట్ర అధ్యక్షులు కేశం నాగరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయూబ్ ఖాన్, మహేందర్ రెడ్డి, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులలో న్యాయం చేయాలి

**– జిల్లా అధ్యక్షులు బోయ రాములు**



రామన్నపేట, జూన్ 15(తీన్మార్ న్యూస్): నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పదోన్నతులు

బదిలీలు చేపట్టడం పట్ల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బోయ రాములు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల, సీనియారిటీ లిస్ట్ లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు మెరిట్ లో ఉన్నప్పటికీ అడక్వసి పేరుతో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం లేదు. అందువల్ల ప్రమోషన్లు లో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతున్నారు. కావున ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల పదోన్నతికి అడ్డంకి గా మారిన జీవో నెంబర్ రెండు లో ఉన్నటువంటి అడక్వసి అనే పదాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తొలగించి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి జానపాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర





రాజాపేట, జూన్ 15(తీన్మార్ న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపేటలోని ఆరు, ఏడు, ఎనిమిది మరియు తొమ్మిదవ తరగతుల విద్యార్థులను ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎం శ్రీ స్కీం ద్వారా విజ్ఞాన విహారయాత్రలో భాగంగా గజ్వేల్ లోగల 'కల్పకవనం', వర్గల్ లోని 'జ్ఞాన సరస్వతి దేవాలయం' మరియు పాములపర్తి దగ్గర గల 'కొండపోచమ్మ సాగర్' డ్యాం సందర్శనకుఉపాధ్యాయులు విద్యార్థులను విజ్ఞాన విహారయాత్రకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో చదువుతోపాటు ప్రకృతి పట్ల సంస్కృతి పట్ల అవగాహన ఏర్పడుతుందని విద్యార్థులు ప్రకృతి సంరక్షణ కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తూ చెట్ల పెంపకం గురించి వాటి యొక్క విలువ గురించి తెలుసుకుంటారని విజ్ఞానంతో పాటు ఆధ్యాత్మిక జ్ఞానం కూడా పెంపొందుతుందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.

# ప్రభుత్వ కార్యాలయాల కొరకు స్థల పరిశీలన



పాలకీడు, జూన్ 15(తీన్మార్ న్యూస్): భారీ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం పాలకీడు మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయము, మండల రెవెన్యూ కార్యాలయము, పోలీస్ స్టేషన్ నిర్మాణముల కొరకు శనివారం అధికారులు స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వ భవనములు నిర్మాణముల మంజూరి కొరకు అంచనా ప్రతులను మంత్రికి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపిపి భూక్యా గోపాల్, మాలోతు బుజ్జి మోతీలాల్, ఎంపిడిఓ జి. లక్ష్మి, ఎస్ఐ లక్ష్మి నర్సయ్య, ఎంపిఓ ఏ.దయాకర్, మండల సర్వేయర్ ఖాజా మొహినుద్దీన్, పంచాయతీ రాజ్ ఏ.ఈ యన్. ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు పై రైతులకు అవగాహన



రాజాపేట, జూన్ 15(తీన్మార్ న్యూస్):బీమండలంలోని కుర్రారం గ్రామంలో శనివారం నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ రాజాపేట బ్రాంచ్ ఏర్పాటు పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిపాజిట్ మరియు సేవింగ్ అకౌంట్ కరెంట్ అకౌంట్ లాకర్ గోల్డ్ లోన్ ఇతర లోన్స్ గురించి రైతులకు బ్రాంచ్ మేనేజర్ ఎండి షరీఫ్ అవగాహన కల్పించారు. గ్రామంలో ఈరోజు దాదాపు 40 అకౌంట్ తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ సెక్రటరీ సిలివేరు శేఖర్, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ టి.లక్ష్మణ్ రావు, పిఎసిఎస్ క్లర్క్ వల్లూరి శివరాములు, మరియు సబ్ స్టాప్ వెంకటేష్, ఏ. రాజు, తదితరులు పాల్గొన్నారు.

# భర్త మరణాన్ని తట్టుకోలేక భార్య మృతి

మందలించడానికి వెళ్లి.. సంగెం మండల కేంద్రంలో టూ వీలర్ ఢీకొని మృతి జీర్ణించుకోలేక బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న భార్య. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని రౌతుగూగూడెం తండాలో సంఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే ఇలా ఉన్నాయి. మాలోతు రవి గత వారం క్రితం తన అత్త చనిపోతే వాళ్ళ ఇంటికి వెళ్లి మందలించడానికి.. వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో సంగెం వద్ద 2 వీలర్ ప్రమాదంలో మృతి చెందాడు. అది జీర్ణించుకోలేక భార్య సరిత గ్రామంలో బయలు పడి మృతి చెందింది.

## జిల్లా నూతన కలెక్టర్ గా దివాకర ఐఏఎస్ నియామకం



ములుగు, జూన్ 15 (తీన్మార్ న్యూస్): శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారీగా రాష్ట్రంలోని ఐఏఎస్ అధికారులను స్థాన చలనం చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ములుగు జిల్లా నూతన కలెక్టర్ గా దివాకర టీఎస్, ఐఏఎస్ జగిత్యాల అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) నుండి ములుగు కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కాగా ఇప్పటి వరకు ఈ జిల్లాలో కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన ఈలా త్రిపాఠి, ఐఏఎస్ ను బదిలీ చేయడం జరిగింది.

## డ్రైవర్ కృష్ణయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వనపర్తి ప్రతినిధి, జూన్ 15(తీన్మార్ న్యూస్): కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 14వ వార్డులో డ్రైవర్ కృష్ణయ్య మరణించినారు. ఇట్టి విషయం తెలుసుకున్న, కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శీనన్న, మరియు రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు పల్లె పాగు ప్రశాంత్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్ జె.బోయజ్, కొత్తకోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జె ఎం.మిషెక్, కొత్తకోట పట్టణ ఎస్ సి సెల్ ఆధ్యక్షులు జేకె.రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీరల యాదయ్య సాగర్, తదితరులు పార్థివ దేహానికి పూలమాలలు వుంచి నివాళులు అర్పించారు.

## ఆత్మకూరులో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



ఆత్మకూర్, జూన్ 15(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొని కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి గీతా సెల్ అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేశ్వర్, రహమతుల్లా తులసిరాజ్, నల్గొండ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి పాడేమోసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, జూన్ 15(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం పట్టణానికి చెందిన మాలేకటి జయవర్ధన్ రెడ్డి(రాము) గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రోజు తుది శ్వాస విడిచారు. మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటీ శ్రీహరి తన చిన్ననాటి స్నేహితుడు మరణ వార్త విన్న వెంటనే తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అనంతరం శనివారం రోజు మిత్రుడి అంతిమయాత్రలో పాల్గొని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాడే మోశారు. అంత్యక్రియలు ఆయన పాల్గొన్నారు.

## ఓ పక్క పేదరికం.. మరోపక్క వెంటాడుతున్న రోడ్డు ప్రమాదాలు

**- బాల్య మిత్రుని వైద్యానికి అండగా నిలిచిన స్నేహితులు**

**- భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న వాకిటి రమేష్**

**- ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వేడుకోలు**



వనపర్తి ప్రతినిధి, జూన్ 15(తీన్మార్ న్యూస్): రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి, ఓ పక్క పేదరికం.. మరో పక్క వరుసగా వెంటాడుతున్న రోడ్డు ప్రమాదాలతో ఆ కుటుంబ ఆర్థిక పరిస్థతి చిన్నా భిన్నమయ్యింది. సహాయం చేసి ఆదుకోవాలని బాధితుడు వాకిటి రమేష్ వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళ్లితే పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన వాకిటి రమేష్ వృత్తి రీత్యా డ్రైవర్ గా పని చేస్తున్నాడు. గత మూడు సంవత్సరాల క్రితం హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎడమ కాలు,ఎడమ చేతి రెండు చోట్ల విరిగిపోయింది. అప్పట్లో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. 1996-97 విద్యా సంవత్సరంలో పెద్దమందడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న బాల్య మిత్రులకు తన ఆర్థిక పరిస్థితి గురించి వివరించాడు. అప్పట్లో కొంత ఆర్థిక సాయం చేసి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి కుటుంబ సభ్యులతో కలిసి తరలించి చికిత్స చేయించారు. కోలుకున్న అనంతరం కేవలం డ్రైవర్ వృత్తినే నమ్ముకుని మళ్లీ డ్రైవర్‌గా ప్రైవేటు ట్రావెల్స్‌లో పని చేస్తుండగా గత రెండు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరోసారి కాలు విరిగిపోయింది. దీంతో దిక్కుతోచని పరిస్థితిలో పెద్దమందడిలో ఇంటి దగ్గరే ఉండి ఎవరైనా సాయం చేస్తారా అని ఎదురుచూస్తున్నాడు. బాల్య మిత్రుడైన దొడగుంటపల్లి గ్రామానికి చెందిన వీరేష్‌కు తన పరిస్థితి గురించి మరోసారి వివరించగా తక్షణమే వీరేష్ 10వ తరగతి వాట్సాప్ గ్రూప్‌లో వాకిటి రమేష్ పరిస్థితి గురించి సమాచారం ఇస్తు సహాయం చేద్దామని పోస్టు పెట్టగా వెంటనే రెండు రోజులలో స్పందించిన బాల్య మిత్రులు రూ.26వేలు జమ చేసి శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో ఉన్న వాకిటి రమేష్ ఇంటికి వెళ్లిన బాల్య మిత్రులు శశికళ, సిరివాటి కురుమయ్య, ఫోటో స్టూడియో రమేష్ లు నగదును ఆందజేశారు. ఈ డబ్బులతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోనున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి వైద్యానికి సరిపడే ఎల్‌వోసిని ఇస్తానని హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు. తన ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగాలేదని ఓ పక్క అప్పులు, భూమి, ఇల్లు కూడా లేదని తనకు ఫోన్ పే నం. 8466941785 సహాయం చేసి ఆదుకోవాలని వాకిటి రమేష్ వేడుకుంటున్నాడు.



## సాధారణ భోగిల సంఖ్యను పెంచాలి

**- సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 15(తీన్మార్ న్యూస్): దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమంలో భాగంగా భువనగిరిలో ఉత్తరాల ప్రతి రైల్లో సాధారణ భోగిల సంఖ్యను పెంచాలని, ఐదు సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా బోనగిరిలో శనివారం నాడు పవన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదు సాధారణ భోగిల కోసం ప్రధానమంత్రికి దేశవ్యాప్తంగా కోటి ఉత్తరాలను పంపించడం లక్ష్యంగా ముందుకు పోతున్నామని, గాంధేయ మార్గంలో ప్రజలను చైతన్యం చేస్తూ ఉత్తరాలను పంపిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 60 కోట్ల మంది ప్రయాణికులు రైల్వేల ద్వారా ప్రయాణం చేస్తున్నారని సాధారణ భోగిల్లో ప్రయాణించే వారి పరిస్థితి దయనీయంగా, అగమ్య గోచరంగా ఉందని, కావున సాధారణ భోగీలను కనీసం ఐదుకు పెంచాలని కోరారు. భువనగిరిలో జరిగిన కార్యక్రమంలో రోజువారి ప్రయాణం చేసే ప్రయాణికులు శ్రీధర్, చంద్రశేఖర్, రవి, యాకయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో మెగా హెల్త్ క్యాంపు

**- హెల్త్ క్యాంప్లో భాగంగా రక్తదానం**



రామన్నపేట, జూన్ 15(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో యశోద హాస్పిటల్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, క్యాంపు కోఆర్డినేటర్ శ్రీధర్, కార్డియాలాజీ డాక్టర్. జయ సాయి, ఆర్థోపెడిక్ డాక్టర్ ప్రతిభ, గైనిక్ మరియు జనరల్ డాక్టర్ సంతోష్, డెంటల్ డాక్టర్ సమీర్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నితిన్ చంద్ర లు పాల్గొని ఇన్వెస్టిగేషన్ చేశారు. ఇందులో ర్యాండం గా రక్త పరీక్షలు, షుగర్, బిపి, ఈసిజి, ఐ చెకప్, డెంటల్ చెకప్ చేశారు. మరియు రెడ్ క్రాస్



సొసైటీ నల్లగొండ నుండి డాక్టర్ ఎన్సివి రాములు, ఎంఓ.నిర్మల అనిత, సైదులు, ఎంవి శ్రీను, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 48 యూనిట్ల రక్త సేకరణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు సంజీవరెడ్డి, బి శంకరయ్య, వైస్ ప్రెసిడెంట్ భాస్కరాచారి, డిసిలు బి.వెంకటేష్, బి.గోవర్ధన చారి, కే.అనంతరెడ్డి, టి.సూర్యనారాయణ, కే.విజయ ఆనందం, జి.ఐలయ్య, మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పూన్న లక్ష్మి జగన్మోహన్, ఆర్.నరసింహ, బిక్షం రెడ్డి, నర్సిరెడ్డి, ప్రభాకర్, బాబురావు, గ్రామ ప్రజలు, క్లబ్ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## సెవెన్ హార్ట్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ





కామారెడ్డి, జూన్ 15 (తీన్మార్ న్యూస్): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ సెవెన్ హార్ట్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో చిన్న మల్లారెడ్డి గ్రామంలో సీడ్ బాల్స్ తయారు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ఫౌండర్ జీవన్ నాయక్ పాల్గొని సీట్ బాల్ తయారీ గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని సీడ్ బాల్స్ తయారీ చేయడం జరిగిందని, త్వరలో ఈ సీడ్ బాల్స్ ను అటవీ ప్రాంతాల్లో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధులు పవన్ కళ్యాణ్, మౌనిక, సమీనా, పూజా, శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

## బుచ్చన్న పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్, జూన్ 15(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, గుంటుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చన్న అనారోగ్య కారణం చేత శనివారం రోజు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అంత్యక్రియలు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. వీరి వెంట టిపిసిసి గీత సెల్ అధ్యక్షులు కేశం నాగరాజ్ గౌడ్, పార్టీ నాయకులు పరమేశ్వర్, రహమతుల్లా, తులసిరాజు, నల్గొండ శీను, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి నూతన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, జూన్ 15(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ ల బదిలీలు జరిగాయి. వనపర్తి జిల్లా కలెక్టర్గా పని చేస్తున్న తేజస్ నందలాల్ పవార్ బదిలీలలో భాగంగా సూర్యాపేట జిల్లాకు బదిలీ అయ్యారు. వనపర్తి జిల్లాకు నూతన కలెక్టర్ ఆదర్శ్ సురభి నియమితులయ్యారు. ఆదర్శ్ సురభి ఖమ్మం మున్సిపల్ కమిషనర్ విధులు నిర్వహిస్తూ బదిలీలలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్ గా నియమితులయ్యారు.

## మాజీ సీఎం కెసిఆర్ ను కలిసిన నాగారం ప్రశాంత్



రాజాపేట, జూన్ 15(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ తన జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ను శనివారం ఎర్రవెల్లి తన వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ ను కెసిఆర్ శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఆయనతోపాటు రాజాపేట మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ గంధ మల్ల సురేష్ కేసీఆర్ కలిశారు.

## డిప్యూటీ సీఎం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్



వనపర్తి ప్రతినిధి, జూన్ 15 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ ప్రజా భవన్ అధికారిక నివాసం లో ఈ రోజు రాష్ట్ర డిప్యూటీ సీఎం, మరియు ఆర్థిక శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, యువజన నాయకుడు శివసేన రెడ్డి హృదయ పూర్వకంగా శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**- సిరిసిల్ల జాబ్ మేళాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**- పోలీసుల శాఖ ఆద్వర్యంలో నిర్వహణ**

**- హాజరైన కలెక్టర్ అనురాగ్ జయంతి-ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న జిల్లా: మెగా జాబ్ మేళాకు విశేష స్పందన, సుమారు 8000 మంది హాజరు. మెగా జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్.యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలనిప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని కల్యాణి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ నివారణ ఫౌండేషన్ సహకారంతో 60 కి పైగా కంపెనీలతో 1000 ఉద్యోగ అవకాశాలతో మెగా జాబ్ మేళ నిర్వహణకు కృషి చేసిన జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాగాన్ని విప్ అభినందించారు. మెగా జాబ్ మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న సుమారు 8000 మంది యువత పెద్ద సంఖ్యలో మేళాకు తరలిరాగా, ఆరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్. ఆర్‌లు వచ్చి యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్వ్యూలు నిర్వహించి సెలెక్ట్ అయినవారికీ తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు. అనంతరం విప్ మాట్లాడ్డుతు. డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచుకోవాలని, కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని పేర్కొన్నారు. వారం రోజులపాటు పోలీస్ అధికారులు, సిబ్బంది నిరుద్యోగులకు అవగాహన సమావేశాలు నిర్వహించి, విజయవంతం చేశారని కొనియాడారు.శాంతి భద్రతలు కాకుండా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం పోలీస్ వారు చేయడం అభినందనీయమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షలఉ ద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇప్పటికే 30 వేల నియామకాలు చేశామని వెల్లడించారు. ఇటీవల గ్రూప్ – 1 పరీక్ష నిర్వహించామని, త్వరలో మెగా డీఎస్ సి చేపట్టును న్నామని, తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా యువతకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్ అందించి స్థానికంగా,ఇతర దేశాల్లో ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంతున్నామనిపేర్కొన్నారు. దుబాయ్ ప్రతినిధులతో పిలిపించి, అక్కడ కంపెనిలకు ఉపయోగ పడేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని వివరించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడ్డుతు.యువత కోసం జాబ్ మేళ నిర్వహించిన ఎస్పీ, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.యువత తమకు అందిన అవకాశాలను అందిబుచ్చుకోని తమకు అనుకూలంగా మార్చుకోని ఉద్యోగాల్లో రాణించాలని, కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవడంతో పాటు,ఏ ప్రాంతంలో అయిన పనిచేసేందుకు సిద్ధపడివుండాలన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ. యువతను సన్మార్గంలో నడిపించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుందని, అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూ దకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రచారి, మురళి కృష్ణ, సిఐ లు రఘుపతి, శ్రీనివాస్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్ఐ లు యాదగిరి,రమేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐ అనిల్ కూమార్, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్. ఆర్ లు నిరుద్యోగ నివారణ ఫండేషన్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

జయశంకర్ భూపాలపల్లి, సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రులలో కొనసాగుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .... వైద్యాధికారులు, వైద్య సిబ్బంది వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాలైన పలిమెల, మహ ముత్తారం, కాటారం మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి, అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం, జాతీయ ప్రమాణాల ఆరోగ్య నివేదిక గురించి సమీక్షించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరియైన సదుపాయాలు లేని వాటికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబటిపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నానని తెలియజేశారు. అలాగే ఎక్కడైతే జాతీయ ప్రమాణాల నివేదికకు ఎంపిక కాబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సదుపాయాల కల్పనకు కొరకు నిధులు మంజూరు చేస్తామన్నారు. రాబోయే మూడు నెలల వర్షాకాలం సీజన్లో వైద్యాధికారులకు వాహన అలవెన్స్ ఇస్తామని, అలాగే వర్షాకాలంలో అన్ని గ్రామాలలో క్షేత్ర పరిశీలన కొరకు ఏఎన్ఎం లకు మరియు అంగన్వాడీ సూపర్వైజర్స్ కు మెడికల్ ఆఫీసర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మాత శిశు సంరక్షణలో భాగంగా లింగ నిష్పత్తి తేడా ఉన్నందున మెడికల్ ఆఫీసర్లు అందరినీ వాటి పై సమీక్ష చేయాల్సిందిగా ఆదేశించారు. వర్షాకాలంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు, అత్యవసరమందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజుడేవిడ్, చిట్యాల సూపరిన్టెండెంట్, డాక్టర్ తిరుపతి, ప్రోగ్రాం అధికారులు, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు, మల్టి పర్పస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలి

హైదరాబాద్: అబిడ్స్ అలియా మోడల్ హైస్కూల్ లో పాఠశాలల పునఃప్రారంభ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ , గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ తదితరులు పాల్గోన్నారు. జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, గన్ ఫౌండ్రి కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్, డీఈవో రోహిణి ఇతర ముఖ్య అధికారులు హజరయ్యారు. పదవ తరగతి ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంత్రి సన్మానం చేసారు. స్కూల్ రీఓపెన్ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫాం పంపిణీ చేసారు. మంత్రి మట్లాడుతూ ఈరోజు పాఠశాల ప్రారంభం సందర్భంగా ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ కోడ్ కి ముందే ప్రభుత్వం తెలంగాణ లో 26 వేల స్కూల్ లకి 11 వందల కోట్ల తో అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో మౌలిక వసతులు విద్యుత్ ,డ్రింకింగ్ వాటర్ ,టేబుల్స్ ఇలా అన్ని కల్పించాం. గత 10 సంవత్సరాలుగా విద్య నిర్లక్ష్యానికి గురైంది. రాబోయే కాలంలో ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత విద్య ఉండబోతుంది. ముఖ్యమంత్రి గారు ,నేను మంత్రులు , కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ పాఠశాలల నుండి వచ్చిన వాళ్ళం. రాష్ట్రం లో ఉన్న తల్లిదండ్రులకు విజ్ఞప్తి ప్రతి పాఠ శాలలో అనుభవమైన ఉపాధ్యాయులు ఉన్నారు. పాఠశాలలో అనేక వసతులు కల్పిస్తున్నాం. విద్య కి అనేక రకాల సౌకర్యాలు కల్పి స్తున్నాం. విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, కంప్యూటర్ ఇలా అన్ని ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి పాఠశాలలో ఏం అవసరం ఉన్న తిరుస్తున్నామని అన్నారు. ఎగ్జామ్ సమయంలో కూడా జిల్లా కలెక్టర్, డీఈవో ఆధ్వర్యంలో ఫలితాలు బాగా రావాలని సమీక్షా సమా వేశలు నిర్వహించాం.ఇక్కడ 18 మంది ఉపాధ్యాయులు ,ఉపాధ్యా యేతర సిబ్బంది,300 మంది విద్యార్థులు ఉన్నారు. బడిబాట కార్యక్రమం నిర్వహించారు. డ్రాప్ ఔట్స్ లేకుండా బట్టలు , మధ్యహ్న భోజనం ఇంకా ఏ ఇబ్బందులూ లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిద్దం. విద్యార్థులు మంచిగా చదువుకోవాలి.. సమాజం గురించి , విద్య గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని అన్నారు.

# టెన్నిస్ కోర్ట్ ను ప్రారంభించిన:జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

రాజన్న జిల్లా : రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఫ్లెడ్ లైట్స్ వెలుగులతో ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్ట్ ను జిల్లా ఎస్పీ అధికారులతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో పని చేస్తున్న అధికారుల సిబ్బంది సంక్షేమనికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అధికారులు , సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటానికి ఈ టెన్నిస్ కోర్టు అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని అన్నారు.నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో బిజీగా ఉండే సిబ్బందికి క్రీడలు మానసిక స్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు.
పోలీస్ అధికారులు, సిబ్బంది వారి పిల్లల కోసం ఫ్లెడ్ లైట్స్ ల వెలుగులతో అందుబాటులోకి తీసుకవచ్చిన అత్యాధునిక టెన్నిస్ కోర్టు ని సద్వినియోగం చేసుకోవలని అన్నారు.క్రీడలు మనలో దాగున్న శక్తి సామర్థ్యాలను, పోరాట పటిమను వెలికి తీస్తాయన్నారు. పోలీసులు ఈదే స్ఫూర్తిని ప్రొఫెషన్ లోనూ చూపించాలి అన్నారు. పోలీసులు విధుల్లో ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడలు తోడ్పడతాయని, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫ్లెడ్ లైట్స్ ల వెలుగులతో అత్యాధునిక టెన్నిస్ కోర్టు అందుబాటులోకి తీసుకవచ్చిన జిల్లా ఎస్పీ అధికారులు సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి, రమేష్, సి.ఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసు అధికారి కుటుంబానికి ఆర్థిక సాయం

**- భద్రతా చెక్కును అందజేసిన రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్**



రంగారెడ్డి, జూన్ 15(తీన్మార్ న్యూస్): రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఎస్ఐ కుటుంబానికి ఆర్థిక సాయంగా భద్రతా చెక్కును రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి శనివారం రోజు అందించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని యాచారం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఏఎస్ఐ జంగయ్య కొడుకులు ప్రవీణ్ కుమార్, సందీప్ కుమార్ లకు కమిషనర్ తరుణ్ జోషి ఐపీఎస్ ఏడు లక్షల తొంభైమూడు వేల రూపాయల భద్రత చెక్కును పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి సమక్షంలో అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రారెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అపర భగీరథుని జన్మదిన వేడుకలు



**- శుభాకాంక్షలు తెలిపిన యువత, రాజకీయ ప్రముఖులు, గ్రామస్థులు**

**- దన్యవాదాలు తెలిపిన కూనూరు సాయి కుమార్ గౌడ్**

**- అమ్మ నాన్న అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం**














భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 15(తీన్మార్ న్యూస్): అపర భగీరథునీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్న సాయి కుమార్ గౌడ్ కి గ్రామంలో యువత, ప్రజలు గజమాలతో సత్కరించి, శాలువాలు కప్పి, కేక్ కట్ చేపించి గ్రామస్థులు, యువకులు, పార్టీ నాయకులు అభిమానం చాటుకున్నారు. సొంత గ్రామంలో అపద అంటే నేనున్న అంటూ ముందుకు వచ్చి, ప్రజా సేవకి అంకితం అయి, ఈ రోజు పుట్టిన రోజు సందర్భంగా గ్రామాల్లో యువకులు, నాయకులు శాలువాలతో సన్మానించి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కూనూరు సాయి కుమార్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు శాలువాతో సన్మానించి, కెట్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని భోగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కూనూరు సాయికుమార్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా పలువురు నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో గల అమ్మ నాన్న అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.



# పిల్లలతో చెరువులో దూకిన తల్లి

**తల్లి, కూతురు క్షేమం..కుమారుడు మృతి**

సంగారెడ్డి: భార్యభర్తల మధ్య తరచూ నెలకొంటున్న గొడవ లతో విరక్తి చెందిన భార్య తన ఇద్దరు పిల్లలతో కలిసి చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనలో తల్లి కూతురు ప్రాణాలతో బయట పడగా మూడేళ్ల కొడుకు ప్రాణాలు కోల్పోయాడు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువులో ఈ ఘటన చోటు చేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం చందానగర్ కు చెందిన శ్వేత, విద్యాధర్ రెడ్డి భార్యభర్తలిద్దరూ సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. వీరికి మూడేళ్ల వయసు గల ఒక పాప శ్రీహా, శ్రీ హాన్స్ కవలపిల్లలు. భార్యభర్తలిద్దరి మధ్య గొడవలు జరగడంతో తన ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి శ్వేత నిన్న రాత్రి స్కూటీపై అమీన్ పూర్ పెద్ద చెరువుకు వచ్చారు. తన పిల్లలతో కలిసి ఒక్కసారిగా చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పెట్రోలింగ్ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ జానకిరామ్, కానిస్టేబుల్ ప్రభాకర్ గుర్తించి తల్లి, పాపను ప్రాణాలతో బయటకు తీశారు. చెరువులో మునిగిపోయిన బాబు శ్రీహన్స్ కోసం గాలించగా ఈ రోజు ఉదయం మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పటాన్ చెరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రావీణ్య ఐఏఎస్



హనుమకొండ, జూన్ 15 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా ప్రావీణ్య నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. 2016 బ్యాచ్ కి చెందిన ప్రావీణ్య 2021 నుండి 2023 వరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2023లో వరంగల్ జిల్లా కలెక్టర్ గా నియమితులయ్యారు. ప్రస్తుతం వరంగల్ జిల్లా కలెక్టర్గా కొనసాగుతున్న ప్రావీణ్య శనివారం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బదిలీ అయ్యారు. ఇక్కడ పని చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ నారాయణపేటకు బదిలీ కాగా వరంగల్ కలెక్టర్‌గా ఎం. సత్యశారదా దేవి నియమితులయ్యారు.

# గుర్తింపు పత్రం ఇవ్వండి .. సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని అరికట్టండి

**-- ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.**

గోదావరిఖని : సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం ఇప్పటికీ గెలిచిన కార్మిక సంఘాల కు గుర్తింపు పత్రం ఇవ్వలేదని, వెంటనే గుర్తింపు పత్రం ఇచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసే స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు జరుపాలని ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. జిడికె వన్ ఇంక్లయిన్లో గురువారం జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఆరు నెలలు గడిచినా గెలిచిన సంఘాల కు గుర్తింపు పత్రం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యంతో అడ్డుకుటుందని ఆయన ఆరోపించారు. గెలిచిన సంఘాలకు గుర్తింపుపత్రం ఇవ్వకపోవడం వల్ల కార్మికుల సమస్యలను చర్చించేందుకు జరిగే స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు జరుగడంలేదని అన్నారు . సింగరేణిలో గత ప్రభుత్వం , గుర్తింపు సంఘం తప్పుడు నిర్ణయాల వల్ల కార్మికులు చాలా నష్ట పోయారని, కొత్త గనులు తీసుకరాకపోవడం వల్ల సంస్థ అభివృద్ధి వెనుకబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. . సింగరేణిలో గతంలో జరిగిన విధానాలను వ్యతిరేకిస్తూ మొన్న జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులు ఏఐటియుసి ని గెలిపించారని, ఏఐటియుసి కార్మిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో గాని, యాజమాన్యంతో గాని పోరాటాలు చేసి సాధిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ జోక్యాన్ని విడనాడి గుర్తింపు పత్రం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణికి దాదాపు ముప్పై వేల కోట్ల రూపాయలు రావాల్సిన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, కొత్త గనులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో కొత్త గనులు ప్రైవేటు వారికి ఇవ్వకుండా కంపెనికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు . సింగరేణిలో ప్రస్తుతం ఉన్న యంత్రాలు అన్ని చెడిపోయాయని, దీని వల్ల కార్మికులు బొగ్గ ఉత్పత్తిని ట్టేయడంలో ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే కొత్త యంత్రాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సింగరేణిలో అలవెన్సులపై ఆదాయపు పన్నును అధికారులకు చెల్లిస్తున్న మాదిరిగా ,కార్మికులకు చెల్లించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లలకు డిపెండెంట్ ఉద్యోగం కోసం 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచాలని గత మూడు నెలల క్రితం ఏఐటియుసి చేసిన విజ్ఞప్తి మేరకు యాజమాన్యం వయసు పెంపును అంగీకరిస్తూ సర్కులర్ జారీ చేసిందని తెలిపారు, దీని వల్ల ఇప్పటికే 35 సంవత్సరాలు దాటి 40 సంవత్సరాలు గల డిపెండెంట్ లు దాదాపు 600 పైగా ఉన్నారని వారందరికీ సింగరేణిలో ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు స్వంత ఇంటి పథకం కింద 250 గజాల స్థలాన్ని ఇచ్చి, 25 లక్షలు వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పై నిరంతరం ఏఐటియుసి పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం , నాయకులు ఎల్ ప్రకాశ్, సంకె అశోక్,రంగు శ్రీనివాస్, మహేందర్, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, నేరెళ్ళ తిరుపతి, పి.రమేష్ గౌడ్, ఆకు నూరిశంకరయ్య, తాని రాజబాబు, వొన్నాల లక్ష్మి నారాయణ, బండారి శ్రీనివాస్,ఏ.వి.ఎస్ ప్రకాశ్, చెప్యాల మహేందర్ రావు. పాల్గొన్నారు.

# జీవో 59 ద్వారా అక్రమ క్రమబద్ధీకరణ కు పాల్పడిన ఫైళ్ల రీవెరిఫికేషన్ చేయాలి

**అక్రమాల నిగ్గు తేల్చాలి.**

**జిల్లా మంత్రి తుమ్మల ను కలిసిన సిపిఎం బృందం**

ఖమ్మం: ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ పేరుతో చోటుచేసుకున్న అక్రమాలపై చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారితో ఈ సమస్య పైన పార్టీ ప్రతినిధి బృందం చర్చించింది. గత ప్రభుత్వ హయాంలో జీవో నెంబర్ 59 ని పక్కదారి పట్టించే విధంగా అక్రమ పద్ధతిలో అనేకమంది క్రమబద్ధీకరణ చేస్తున్నారని వారన్నారు. తక్షణమే క్రమబద్ధీకరణ లిస్టును సమగ్ర రీ వెరిఫికేషన్ చేసి తప్పులకు పాల్పడిన వాళ్లపై చర్యలు తీసుకోవాలని అక్రమ క్రమబద్ధీకరణకు పాల్పడిన వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంలో ఈ తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, ఎన్నికల తర్వాత ఒకరిద్దరిపై మాత్రమే చర్యలు తీసుకొని ఈ సమస్యను పక్కకు నెట్టేసినట్టుగా ప్రజలు భావిస్తున్నారని వారన్నారు. తక్షణమే ప్రతి దరఖాస్తు రీ వెరిఫై చేయాలన్నారు.ఎలాంటి నిర్మాణాలు లేని ప్రభుత్వ భూముల్లోనూ ఎప్పటినుంచో నిర్మాణాలున్నట్లు చూపించి, విలువైన భూములను కొందరు వ్యక్తులకు ధారాదత్తం చేశారన్నారు. గతంలో నగరంలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఆ స్థానాలను ఖాళీ చేయించారని, తిరిగి అదే స్థానాలలో కొందరు పెద్దలకు ఈ జీవో అడ్డుపెట్టి ఆ స్థలాలను అప్పజెప్పారని వారు విమర్శించారు. ఇల్లు లేకపోయినా ఉన్నట్టు చూపిన వాటిని సాటిలైట్ మ్యాప్ ద్వారా పరిశీలించాలని వారన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలన్నారు. నగర సమీపాన ఉన్న శివాయిగూడెం పువ్వాడ ఉదయ్‌కుమార్ నగర్‌లో అనేకమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే వారిని బెదిరించి వారి దగ్గరున్న పట్టాలు తీసుకొని వాటిని కూడా కొందరు వ్యక్తులు అమ్ముకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని అక్కడ నివాసం ఉంటున్న పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైవిక్రమ్ జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, ఎస్. నవీన్ రెడ్డి దొంగల తిరుపతిరావు, 3 టౌన్ పార్టీ కార్యదర్శి భూక్య శ్రీనివాస్, 2 టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక సంఘంతో కర్ణాటక ఆర్థిక సంఘం భేటి

- **స్థానిక సంస్థల పని తీరుపై భేటి**
- **ఆర్థిక పరిస్థితులపై సుదీర్ఘ సమీక్ష**
- **స్థానిక సంస్థల బలోపేతానికి నిర్ణయం**
- **సమీక్ష లో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ రాజయ్య,ఆర్థిక సంఘం కార్యదర్శి స్మితా సబర్వాల్**
- **పాల్గొన్న కర్ణాటక ఆర్థిక సంఘము చైర్మన్ నారాయణ స్వామి,సభ్యులు యం.డి సమెల్ల,ఆర్ యస్ పాండే లు**

హైదరాబాద్: స్థానిక సంస్థల బలోపేతానికి పరస్పరం అవగాహన పెంపొందించుకునేందు తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాలు దృష్టి సారించాయని తెలంగాణా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కర్ణాటక రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ యం డి సమెల్ల,ఆర్ యస్ పాండేలు పేర్కొన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల పనితీరు పరిశీలన తో పాటు స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు గాను కర్ణాటక ఆర్థిక సంఘం చైర్మన్ నారాయణ స్వామి,సభ్యులుయం.డి సమెల్ల,ఆర్ యస్ పాండే ఆధ్వర్యంలో ఆర్థిక సంఘం ప్రతినిధుల బృందం రాష్ట్రంలో పర్యటిస్తుంది.అందులో భాగంగా హైదరాబాద్ లోని ఎర్రమంజిల్ కాలనీ లోని రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యాలయంలో రెండు రాష్ట్రలకు చెందిన ప్రతినిధుల బృందం సమావేశమై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సభ్యులు సంకేపల్లి సుదీర్ రెడ్డి,మాలోతు నెహ్రూ నాయక్,యం రమేష్ లతో పాటు రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ లు పాల్గొన్నారు.అదే విధంగా కర్ణాటక రాష్ట్రం నుండి ఆ రాష్ట్ర చైర్మన్ నారాయణ స్వామి సభ్యులు యం.డి సమెల్ల, ఆర్ యస్ పాండే తదితరులు పాల్గొన్నారు.కర్ణాటక లో స్థానిక సంస్థల పని తీరును వివరించడంతో పాటు ఆర్థిక పరిపుష్టికి ఆ రాష్ట్రంలో తీసుకున్న నిర్ణయాలు కర్ణాటక ఆర్థిక సంఘము చైర్మన్ వివరించారు.అదే విదంగా తెలంగాణా లో స్థానిక సంస్థల పని తీరును తెలుసు కోవడం తో పాటు ఆర్థికంగా బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు విషదీకరించారు.ఇతర రాష్ట్రాలలో కుడా పర్యటించి రెండు రాష్ట్రాలలో స్థానిక సంస్థల పని తీరును మెరుగు పరిచేందుకు గాను తీసుకోవాల్సిన చర్యలను రెండు రాష్ట్రాల ప్రతినిధుల బృందం పరస్పరం చర్చించుకొని ఒక అవగాహన కు వచ్చారు.

# మరో 3 నెలలు ఆధార్ అప్ డేట్..., ఫ్రీ...

ముంబై, ఆధార్ వినియోగదార్లకు గుడ్ న్యూస్. యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా , ఆధార్ కార్డును ఉచితంగా అప్‌డేట్ చేసుకునే గడువును మరోసారి పొడిగించింది. గతంలో ప్రకటించిన ఈ ఈ నెల (జూన్) 14వ తేదీతో ముగుస్తుంది. ఈ తుది తేదీని ఇప్పుడు మరో మూడు నెలల ముందుకు జరిపింది ఉడాయ్. భారతదేశ పౌరులకు ఆధార్ జారీ చేసే ప్రాధికార సంస్థ అయిన జుఎఆంఎ, ఆధార్ అప్‌డేషన్ గడువును మూడు నెలలు పొడిగించిన విషయాన్ని తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. ఆ సమాచారం ప్రకారం, భారత ప్రజలు తమ ఆధార్ కార్డ్‌లోని వివరాలను 14 సెప్టెంబర్ 2024 వరకు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు.భారత ప్రజల గుర్తింపు ఆధార్ కార్డుల్లో ఆధార్ చాలా ముఖ్యమైనది. బ్యాంకు ఖాతా ప్రారంభించడం దగ్గర నుంచి వృద్ధాప్య పింఛను వంటి ప్రభుత్వ పథకాలు పొందడం వరకు, రోడ్ బస్ టిక్కెట్ బుకింగ్ నుంచి ఎయిర్ బస్ టిక్కెట్ తీయడం వరకు. ప్రైమరీ స్కూల్లో అడ్మిషన్ తీసుకోవడం దగ్గర నుంచి పెద్ద కంపెనీలో ఉద్యోగం చేరే వరకు.. ఇలా మనిషి జీవన ప్రయాణంలో ఆధార్ ఒక కీలక భాగంగా మారింది. జననం నుంచి మరణం వరకు ప్రతి దశలోనూ, ప్రతి విషయానికీ ఆధార్ ఉపయోగపడుతుంది.

ఆధార్ అప్‌డేట్ చేయకపోతే జాతకం మారిపోతుంది

ఒక విధంగా చెప్పాలంటే, ఆధార్ కార్డ్ అనేది ఒక వ్యక్తి జాతక చక్రం వంటింది. అందులో ఆ వ్యక్తి పేరు, జెండర్, చిరునామా, వయస్సు, ఐరిస్, బయోమెట్రిక్ సమాచారం మొత్తం నిక్షిప్తమై ఉంటుంది. ఆధార్‌కు ఉన్న ప్రాముఖ్యత కారణంగా, దానిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం చాలా ముఖ్యం. వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించకపోతే జాతకం మారిపోతుంది. అంటే, అందాల్సిన ప్రయోజనాలన్నీ దూరం అవుతాయి. ఆధార్ కార్డ్ తీసుకుని 10 సంవత్సరాలు దాటి ఉంటే, అలాంటి వ్యక్తులంతా వీలైనంత త్వరగా వివరాలను అప్‌డేట్ చేయాలని పౌరులందరికీ జుఎఆంఎ సూచించింది. వివరాలను నవీకరించడానికి అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయాలి. ఆధార్‌ను ఉచితంగా అప్‌డేట్ చేసే సదుపాయం ఆన్‌లైన్‌లో మాత్రమే అందుబాటులో ఉంది. ఒకవేళ ఆధార్ కేంద్రానికి వెళ్లి వివరాలను నవీకరించుకోవాలంటే దానికి కొంత ఫీజ్ చెల్లించాలి.

ఆన్‌లైన్ ఆధార్‌లో వివరాలను ఎలా అప్‌డేట్ చేయాలి?

-- ముందుగా, ఉడాయ్ అధికారిక పోర్టల్ ష్ట్రబిబిజూబ:// ఎఎజీజీటష్ట్రజీజీతీ.బీతిటజీతి.ణనీల.తిని/ ను ఓపెన్ చేయండి.

-- మీ మొబైల్ నంబర్‌కు వచ్చే ూఖ సాయంతో ఈ పోర్టల్‌లో లాగిన్ కావాలి.

-- పేరు, జెండర్, చిరునామా వంటి మీ వ్యక్తిగత వివరాలన్నింటినీ చెక్ చేయండి.

-- చిరునామా, పేరు, జెండర్ వంటివి మార్చాలనుకున్నా, తప్పులు సరిచేయాలనుకున్నా దానికి సంబంధించిన ఆప్షన్ ఎంచుకోండి.

-- వివరాలను సరిచేయడానికి అవసరమైన డాక్యుమెంట్ ప్రూఫ్‌ను అప్‌లోడ్ చేయండి.

-- తర్వాత సబ్మిట్ బటన్ పై క్లిక్ చేయండి.

ఇక్కడితో, ఆధార్ అప్‌డేషన్ ప్రాసెస్‌లో మీ వంతు పని పూర్తవుతుంది. ఇక జరగాల్సిన పనిని ఉడాయ్ చూసుకుంటుంది. మీరు సమర్పించిన డాక్యుమెంట్ల ఆధారంగా మీ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేస్తుంది. సబ్మిట్ బటన్ నొక్కిన తర్వాత, మీకు 14 అంకెల జఖీఔ వస్తుంది. దీని ద్వారా మీ ఆధార్ అప్‌డేట్ ప్రాసెస్‌ను ట్రాక్ చేయవచ్చు.

# ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి, గుర్రంపేట ఎస్సి కాలనీ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామశివారు లోని ఎస్సి కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయభ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆ గ్రామాన్ని సందర్శించారు. గుర్రంపేట గ్రామ ఎస్సి కాలనీకి సమీపంలో ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న బాంబు పేలుళ్లతో దెబ్బతిన్న ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు సింగరేణి ఓపెన్ కాస్ట్ లో బాంబు పేలుళ్ళ సమయంలో సంబంధిత సింగరేణి అధికారులు, ఆర్డిఓ, ఎంపిడిఓ, ఎంపిఓ పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రజలు పాల్గొని మూడు రోజులు పరిశీలించి ఎంత మేరకు ఈ బ్లాస్టింగ్ ప్రభావం ఉంటుంది, ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్లాస్టింగ్ వల్ల ఇళ్ళు పగిలి పోతున్నాయని, పశువులు చనిపోతున్నాయని, పెద్ద పెద్ద బొగ్గు పెల్లలు పడుతున్నాయని ప్రజలు జిల్లా కలెక్టర్ కు తెలుపగా, నెగిటివ్ ప్రభావం లేదని సింగరేణి అధికారులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ మాట్లాడుతూ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయి కదా నిజమా కాదా చెప్పాలని సింగరేణి అధికారులకు సూచించారు. సింగరేణి అధికారులు డేంజర్ మార్కు కు అవతల బ్లాస్టింగ్ చేస్తున్నామని చెప్పిన అంశంపై కలెక్టర్ స్పందిస్తూ మనిషికి భౌతికంగా కలిగే అనుభవం వేరే ఉంటుందని, మీరు బ్లాస్టింగ్ చేయకపోతే ఇక్కడ ఎందుకు పగుళ్లు వస్తున్నాయని దానికి సమాధానం చెప్పాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంచనా వేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టం వాటిల్లిన ప్రతి ఇంటికి అలాగే పంటలకు, పశువులకు అన్నింటికీ నష్టపరిహారం ఇప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతకు ముందు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఓపెన్ కాస్ట్ ఉపరితల గానీ పరిధిలో భూములు కోల్పోతున్న గడ్డి గాని పల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలోని ఇళ్లలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న కొలతలను పరిశీలించి గ్రామస్థులతో మాట్లాడారు. నిర్ధేశిత కొలతల ప్రకారం గడ్డి గాని పల్లి గ్రామస్థులకు నష్టపరిహారం అందించి ఆర్ అండ్ అర్ ప్యాకేజీ కింద గ్రామాన్ని తరలించి అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, సింగరేణి జీఎం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కోసం..మామగారిని అలా చంపి

నాగ్ పూర్, చక్కని సంసారం, కోట్ల ఆస్తి, ఒద్దికైన కుటుంబం.. ఇవన్నీ ఉన్నా ఆమెకు తృప్తికలగలేదు. ఏకంగా అత్తింటి ఆస్తినే కాజేచాలనే దుర్బుద్ధి ఆమెలో పుట్టింది. దీంతో సమాజంలో మంచి హోదా, గౌరవం ఉన్నా మామను హత్య చేస్తే.. రూ.300 కోట్ల ఆస్తికి తానొక్కతే రాణి అవుతుందని కలలు కంది. అంతే రూ. కోటి సుపారీ ఇచ్చి మామను కారుతో ఢీ కొట్టి చంపించింది. కాని విధి ఆమెను పట్టించింది. ఈ దారుణ ఘటన నాగపూర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..అర్చన మనీశ్ పుట్టెవార్ (53) ప్రభుత్వ టౌన్ ప్లానింగ్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తుంది. ఆమె భర్త మనీశ్ వృత్తిరిత్యా డాక్టర్. అయితే అర్చనకు మామ పురుషోత్తం పుట్టెవార్ (82) ఆస్తిపై కన్ను పడింది. అత్త శకుంతల అనారోగ్యంతో ఎలాగూ మంచం పట్టింది. మామను కూడా అడ్డు తొలిగించుకుంటే రూ.300 కోట్ల ఆస్తి మొత్తం తన సొంతం అవుతుందని అత్యాశకు పోయింది. వెంటనే మామ హత్యకు కుట్ర పథకం పన్ని తన భర్త వద్ద డ్రైవర్‌గా పని చేసే బగ్డే, అతడి స్నేహితులు నీరజ్ నిమ్జే, సచిన్ ధార్మిక్‌కు రూ. కోటి ఇచ్చి మామను అంతమొందించే పని అప్పగించింది.ఈ క్రమంలో 15 రోజుల క్రితం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భార్య శకుంతలను కలిసి పురుషోత్తం బయటకు వస్తుండగా.. బగ్డే, అతడి మిత్రులు కారుతో ఢీ కొట్టి వేగంగా పరారయ్యారు. ఈ ఘటనలో పురుషోత్తం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. హత్య కేసు దర్యాప్తు ఇది ప్రమాదవశాత్తూ జరిగిన ఘటన కాదని పోలీసులు అనుమానించారు. నిశితంగా దర్యాప్తు జరపగా హత్య వెనుక కోడలు అర్చన హస్తం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో పోలీసులు ఆమెతో పాటు ముగ్గురు నిందితులను కూడా అరెస్టు చేశారు. అంతేకాకుండా నిందితురాలు అర్చన టౌన్‌ప్లానింగ్ శాఖలో అనేక అక్రమాలకు పాల్పడ్డట్లు పోలీసుల విచారణలో బయట పడింది. వీరిపై హత్య నేరంతో పాటు ఐపీసీ, మోటారు వాహనాల చట్టం కింద ఇతర సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. రెండు కార్లు, బంగారునగలు వీరినుంచిస్వాధీనం చేసుకున్నారు.

# వైద్య పరీక్షలకు వైద్య ఆరోగ్య శాఖ సిద్ధం

హైదరాబాద్: తెలంగాణలో పెద్దలందరికీ వైద్య పరీక్షలు నిర్వహించేం దుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సిద్ధం అవుతోంది. పెరుగుతున్న జీవనశైలి వ్యాధులను అరికట్టేలా పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి ఒక్కరికీ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ కోసం 10 మొబైల్ ల్యాబ్స్ సిద్ధం చేసినట్లు చెప్పారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టనుం డగా.. కేంద్రం నుంచి 60 శాతం నిధులు సమకూరను న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చనుంది.గ్రామీణ స్థాయి నుంచి ప్రజలకు ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా సకాలంలో చికిత్స అందించే వీలుంటుందని అధికారులు పేర్కొంటు న్నారు. అధ్యయనాల ప్రకారం తెలంగాణలో గత 20ఏళ్లలో హృద్రోగాలు, క్యాన్సర్, మధుమేహం, బీపీ వంటి జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నట్లు తేలింది. దాదాపు 60 శాతం వ్యాధులు ధూమపానం, మద్యపానం, జంక్ ఫుడ్స్ వల్లే వస్తున్నా యని అంచనా వేస్తున్నారు. అయితే, రొమ్ము క్యాన్సర్ వంటి తీవ్ర వ్యాధుల విషయంలో ఒక శాతంలోపే మహిళలు ముందస్తు పరీక్షలు చేయించుకుంటున్నారని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఇది వందశాతం వరకూ ఉంటోంది. ప్రజలం దరికీ ముందస్తు పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆయా వ్యాధుల ను నిర్ధారించి సకాలంలో వైద్య చికిత్సలు అందించ డానికి వీలు కలుగు తుందని ఆరోగ్య శాఖ అధికారులు భావిస్తున్నారు.ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఊరూరా తిరుగుతూ 26 – 70 ఏళ్ల వయసున్న అందరికీ డిజిటల్ మయోగ్రామ్, పాప్‌స్మెర్, ఈసీజీ, ఈ2డీ ఏకో సహా ఇతర అన్ని బ్లడ్ టెస్టులు నిర్వహిస్తారు.దీనికి అనుగుణంగా ఏర్పాటు చేసిన మొబైల్ ల్యాబ్స్‌లో వైద్యులతో పాటు నర్సులు, ఇతర టెక్నీషియన్లు అందుబాటులో ఉంటారు. ప్రధానంగా మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార, నోటి క్యాన్సర్లు, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులకు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. పురుషుల్లో నోటి క్యాన్సర్‌తో పాటు షుగర్, బీపీ, గుండె వ్యాధులపై పరీక్షలు నిర్వహించి అవసరాన్ని బట్టి హైదరాబాద్ ఎంఎన్‌జే ప్రభుత్వ క్యాన్సర్ ఆస్పత్రికి తరలిస్తారు. అక్కడ బయాప్సీ వంటి తదుపరి పరీక్షలతో వ్యాధి ఉందో లేదో నిర్ధారిస్తారు.ఒకవేళ షుగర్, బీపీ వంటి సమస్యలుంటే బాధితులకు ఉచితంగా మందులు అందిస్తారు. వారి వారి గ్రామాలకు సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వారిని అనుసం ధానం చేసి అక్కడి నుంచి ప్రతి నెలా మెడిసిన్స్ తీసుకునేలా చర్యలు చేపట్టనున్నారు.

ఒకవేళ బాధితులు ఎవరైనా ఆస్పత్రికి రాలేని స్థితిలో ఉంటే వారి ఇళ్ల వద్దకే ఆరోగ్య సిబ్బంది మందులు సరఫరా చేసేలా చూస్తారు.

# 700 కోట్ల గొర్రెల స్కామ్....

**దృష్టి పెట్టిన ఈడీ**

హైదరాబాద్, తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత బయటపడిన గొర్రెల పంపిణీ స్కీమ్‌లో అక్రమ నగదు రవాణా జరిగిందని గుర్తించిన ఈడీ అధికారులు పూర్తి వివరాలు కావాలని తెలంగాణ సీఐడీ అధికారులకు లేఖ రాశారు. గొర్రెల స్కామ్ లో జరిగిన 700 కోట్ల అవినీతి జరిగిందని పెద్ద మొత్తం లో డబ్బు చేతులు మారినట్టు ఆధారాలను తెలంగాణ ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ కేసులో ఏసీబీ నమోదు చేసిన వివరాలు ఆదారంగా ఈడీ పి ఏం ఎల్ ఏ యాక్ట్.. కింద గొర్రెల స్కామ్ పై విచారణ చేపట్టాలని నిర్ణయించింది. గొర్రెల స్కీమ్ కు సంబంధించిన పూర్తి వివరాలు అందివ్వాలని పశు సంవర్ధక శాఖ అధికారులకు ఈడీ లేఖరాసింది. రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పంపిణీ పథకం లబ్ది దారుల వివరాలు, గొర్రెల కొనుగోలు కోసం ఏయే జిల్లాల్లో ఏ అధికారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ అయింది.. ఎంత జమ చేశారు వంటి వివరాలను చెప్పాలని ఆదేశించింది. గొర్రెల రవాణాలో కాంట్రాక్టు కుదుర్చుకున్న ఏజెన్సీల వివరాలు ఈ కుంభ కోణానికి కారకులు ఎవరు.. ఎవరెవరి పాత్ర ఉంది.. రికార్డ్స్ లో తప్పుడు లెక్కలు వంటి వాటి వివరాలు కూడా కోరింది. రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ మాజీ సీఈవో, గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సంస్థ మాజీ ఎండీ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ కుమార్ లను ఇప్పటికే అరెస్టు చేశారు. వీరు ఈ కుంభ కోణానికి కారకులు ఎవరు.. ఎవరెవరి పాత్ర ఉంది.. రికార్డ్స్ లో తప్పుడు లెక్కలపై వారి నుంచి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. గొర్రెలు అమ్మిన రైతుల ఖాతాలకు కాకుండా ఇతర బినామీల ఖాతాలకు డబ్బు మళ్ళింపుపై వివరాలుసేకరిస్తున్నారు. మనీలాండరింగ్ జరిగిందని ఈడీకి ఈ కేసులో ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. స్వచ్ఛందగా తెలంగాణ ఏసీబీ పోలీసులు నమోదు చేసిన కేసులో ఈడీ వివరాలు అడిగిందంటేనే ఓ సంకేతం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయవర్గాలంటున్నాయి. తలసాని శ్రీనివాస్ యాదవ్ స్కాం జరిగినప్పుడు సంబంధిత మంత్రిగా ఉన్నారు. కేసు ఆయ నదగ్గరకే వెళ్తుందన్న చర్చ జరుగుతోంది. అరెస్టు అయిన ముగ్గురు వెల్లడించిన అంశాలతో త్వరలో మరికొందర్ని అరెస్టు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఐసీసీ టీ20 వరల్డ్ : సౌతాఫ్రికా ఆశలను గల్లంతు చేసిన నేపాల్!!

సంచలనాకు కేంద్ర బిందువైన టీ20 క్రికెట్‌లో శుక్రవారం మరో ఆసక్తికరమైన, ఉత్కంఠ భరిత మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ఆశలను కేవలం ఒక్క పరుగు తేడాతో క్రికెట్ పసికూన నేపాల జట్టు గల్లంతు చేసింది.

ఈ రెండు జట్ల మధ్య అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో ఒక్క పరుగు తేడాతో సఫారీ జట్టు విజయం సాధించింది. దీంతో ముక్కలైన హృదయంతో నేపాల్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లకు 7 వికెట్లు నష్టపోయి 115 పరుగులు సాధించింది. స్వల్ప లక్ష్యంతో ఛేదనకు దిగిన నేపాల్ ఇన్నింగ్స్‌ను దూకుడుగానే ఆరంభించింది. 8వ ఓవర్‌లో సఫారీ బౌలర్ షంసీ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు పడగొట్టి ఆ జట్టును దెబ్బకొట్టాడు. ఆ తర్వాత నేపాల్ పటిష్టస్థితిలోనే ఉండి విజయానికి చేరువైనట్లే కన్పించింది. అప్పుడు మళ్లీ బంతి అందుకున్న షంసీ.. 18వ ఓవర్‌లో రెండు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు.

చివరి ఓవర్‌లో 8 పరుగులు అవసరం కాగా మ్యాచ్ ఉత్కంఠగా మారింది. తీవ్ర ఒత్తిడిలోనూ దక్షిణాఫ్రికా బౌలర్ బార్ట్‌మన్ నేపాల్ బ్యాటర్లను కట్టడి చేశాడు. చివరి బంతికి రెండు పరుగులు అవసరం



కాగా.. గుల్సాన్ ఝాను ఔట్ చేశాడు. దీంతో ఒక్క పరుగు తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో నేపాల్ గెలిస్తే సూపర్-8 రేసులో నిలబడేది. ఓటమి పాలవడంతో టోర్నీ నుంచి తిరుగుముఖం పట్టింది. సఫారీ బౌలర్ షంసీ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

# గిల్‌ను ఇంటికి పంపడం వెనుక అసలు నిజం.. ఆ తప్పు వల్లే టీమ్ నుంచి ఔట్!

టీ20 ప్రపంచ కప్-2024లో టీమిండియా బ్రేకుల్లేని బుల్డోజర్ లా దూసుకుపోతోంది. ఇప్పటిదాకా ఆడిన మూడు మ్యాచుల్లోనూ నెగ్గి సూపర్-8కు క్వాలిఫై అయింది రోహిత్ సేన.

ఆరంభ మ్యాచ్ లో ఐర్లాండ్ ను, తర్వాతి మ్యాచ్ లో దాయాది పాకిస్థాన్ ను చిత్తు చేసింది. మూడో మ్యాచ్ లో డేంజరస్ టీమ్ యూఎస్ ఏను కూడా మట్టికరిపించింది. ఇవాళ లాస్ట్ మ్యాచ్ లో మరో పసికూన కెనడాను ఢీకొట్టేందుకు సిద్ధమవుతోంది. అటు బ్యాటర్లు ఫామ్ అందుకోవడం, ఇటు బౌలర్లు అదరగొడుతుండటంతో భారత జట్టుకు ఎదురులేకుండా పోయింది. ఇదే జోష్ ను సూపర్-8లోనూ కొనసాగిస్తే అలవోకగా సెమీస్ బెర్త్ దక్కుతుంది. గత మ్యాచుల్లో చేసిన పొరపాట్లను సరిదిద్దుకొని మున్ముందు సవాళ్లకు సిద్ధమవుతోంది. అయితే భారత జట్టుకు సంబంధించిన ఓ విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

వరల్డ్ కప్-2024 మధ్యలోనే ఇద్దరు యంగ్ ప్లేయర్లను స్వదేశానికి పంపాలని నిర్ణయించింది టీమిండియా. ట్రావెలింగ్ రిజర్వ్ డ్ గా ఉన్న ఓపెనర్ శుబ్ మన్ గిల్, పేసర్ ఆవేశ్ ఖాన్ ను భారత్ కు వెళ్లాల్సిందిగా టీమ్ మేనేజ్ మెంట్ ఆదేశించింది. అయితే ఇదే కేటగిరీలో ఉన్న ఫినిషర్ రింకూ సింగ్, సీమర్ ఖలీల్ అహ్మద్ మాత్రం స్క్వాడ్ తో తమ జర్నీని కంటిన్యూ చేయనున్నారు. కెనడాతో మ్యాచ్ తర్వాత గిల్, ఆవేశ్ స్వదేశానికి పయనం కానున్నారని తెలిసింది. ఓపెనింగ్ పొజిషన్ కు రోహిత్ శర్మకు తోడుగా యశస్వి జైస్వాల్ రూపంలో బ్యాకప్ ఉండటం, కీపర్ సంజూ శాంసన్ రూపంలో మరో ఆప్షన్ కూడా ఉండటంతో గిల్ ను వెనక్కి పంపాలని డిసైడ్ అయ్యారని సమాచారం. అలాగే జస్ ప్రీత్ బుమ్రాతో పాటు అర్ష్ దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబె రూపంలో కావాల్సినంత పేసర్లు ఉండటంతో ఆవేశ్ ను ఇంటికి పంపిస్తున్నట్లు టాక్. ఆవేశ్ విషయమేమో గానీ.. గిల్ ను టీమ్ లో నుంచి తీసేయడంపై రకరకాల కథనాలు వస్తున్నాయి.



ఉన్నపళంగా టీమిండియా స్క్వాడ్ నుంచి గిల్ ను తీసేయడానికి అతడి ప్రవర్తనే కారణమని వినిపిస్తోంది. మెగా టోర్నీ కోసం యూఎస్ ఏకు వచ్చిన గిల్.. మొదట్నుంచి టీమ్ తో అంటీముట్టనట్లు ఉంటున్నాడని టాక్ నడుస్తోంది. ప్రాక్టీస్ సెషన్స్ కు కూడా దుమ్మా కొట్టాడని రూమర్స్ వస్తున్నాయి.

జట్టుతో ఉంటూ సాధన చేయడం, మ్యాచ్ ల సమయంలో సపోర్ట్ చేయాల్సింది పోయి అవేవీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో అతడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మేనేజ్ మెంట్ భావించిందట. అందుకే టోర్నీ మధ్యలోనే అతడ్ని టీమ్ లో నుంచి తీసేసిందని క్రికెట్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఇందులో ఎంత నిజం ఉందనేది తెలియదు. కానీ గిల్ ప్రవర్తన కారణంగానే దూరం పెట్టారని మాత్రం పుకార్లు షికారు చేస్తున్నాయి. కాగా, భారత్-పాకిస్థాన్ మ్యాచ్ టైమ్ లో రింకూ సింగ్, ఆవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్ లు కెమెరాల్లో కనిపించారు. టీమిండియాను సపోర్ట్ చేస్తూ హల్ చల్ చేశారు. అయితే ట్రావెలింగ్ రిజర్వ్ డ్ లో భాగమైన గిల్ మాత్రం ఎక్కడా కనిపించలేదు. దీంతో అతడ్ని తీసేయడానికి బిహేవియరే కారణమనే రూమర్లకు మరింత బలం చేకూరినట్లైంది.

# విదేశీ కోచ్‌లు, సైన్యంతో శిక్షణ.. బలిచ్చే జంతువులకు భలే ట్రైనింగ్ ఇచ్చారే: పాక్ మాజీ ప్లేయర్

టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్థాన్ చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే, బాబర్ అజామ్ జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించడంతో.. ఊహించని షాక్ తగిలింది. పాక్ జట్టు టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకోవడంతో అభిమానులు, మద్దతుదారులు, మాజీ క్రికెటర్లు అంతా ఫైర్ అవుతున్నారు. టీ20 వరల్డ్ కప్ 2024 నుంచి జట్టు ఔట్ అయిన వార్తలపై అధికారిక ఆమోదం లభించిన వెంటనే, ప్రతి ఒక్కరూ తమదైన రీతిలో పాక్ జట్టును లక్ష్యంగా చేసుకున్నారు. ఇప్పుడు బాబర్ అజామ్ లేదా ఇతర ఆటగాళ్లను జట్టు నుంచి తొలగించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. కానీ, మహ్మద్ హఫీజ్ పాకిస్తాన్ జట్టును బలి పశువంటూ దారుణంగా ట్రోల్ చేస్తున్నాడు. టీ20 ప్రపంచ కప్ 2024 గ్రూప్ %ూ%లో చేరిన పాకిస్తాన్, టోర్నమెంట్ తదుపరి దశకు వెళ్లడానికి భారతదేశంతో పాటు బలమైన పోటీదారుగా ఉంది. ఎందుకంటే ఈ గ్రూప్‌లో ఆసియాలోని ఈ రెండు పెద్ద జట్లే కాకుండా అమెరికా, కెనడా, ఐర్లాండ్ వంటి చిన్న జట్లు ఉన్నాయి. కానీ, ఆట ప్రారంభం కాగానే పరిస్థితి మొత్తం మారిపోయింది. టీమ్‌ఇండియాతో పాటు గ్రూప్-ఎ నుంచి సూపర్-8కి అర్హత సాధించిన మరో జట్టు పాకిస్థాన్ మాత్రం కాదు. అమెరికా జట్టు పాక్ ప్లేస్ సూపర్ 8 చేరడంతో అంతా షాక్ అయ్యారు. బాబర్ ఆజం కెప్టెన్సీలో 2024లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ జట్టు పేలవ ప్రదర్శనతో అలజడి రేగింది. పాకిస్థాన్‌కు చెందిన వెటరన్ క్రికెటర్లు జట్టుతోపాటు పీసీబీకి వ్యతిరేకంగా విమర్శలు గుప్పించారు. మహ్మద్ హఫీజ్ లేదా అహ్మద్ షెహజాద్ అయినా, ప్రతి ఒక్కరూ తమదైన రీతిలో జట్టును లక్ష్యంగా చేసుకుని మాట్లాడుతున్నారు.

బాబర్, రిజ్వాన్, షాహీన్.. జట్టు నుంచి తొలగించండి..!

వాతావరణ పరిస్థితులపై ఆధారపడిన జట్ల పరిస్థితి ఇదేనని పాకిస్థాన్ క్రికెటర్ అహ్మద్ షెహజాద్ చెప్పుకొచ్చాడు. సూపర్-8కి అమెరికా జట్టు చేరుకుంది. ఇప్పుడు ఎలిమినేట్ అయిన పాక్ జట్టుతో పీసీబీ ఏం చేస్తుందో, ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.



అహ్మద్ షాజాద్ ఇక్కడితో ఆగలేదు. ఓ టీవీ షోలో అతను బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్, షాహీన్ అఫ్రిది, ఫఖర్ జమాన్, హారీస్ రవూఫ్ వంటి ఆటగాళ్లను జట్టు నుంచి మినహాయించాలని డిమాండ్ చేశాడు. అహ్మద్ షాజాద్ ప్రకారం, వీరంతా క్రికెట్‌లో తమ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారు. ఇప్పుడు అతని ఫామ్ తగ్గుముఖం పట్టింది. ఈ షోలో సెలక్షన్ కమిటీలో భాగమైన వహాబ్ రియాజ్‌ను టార్గెట్ చేశాడు.

బలి పశువులా మారిన పాకిస్థాన్ జట్టు..!

పాకిస్తాన్ క్రికెట్‌లో ప్రొఫెసర్‌గా పేరుగాంచిన మహ్మద్ హఫీజ్, 2024 టీ20 ప్రపంచ కప్‌లో జరిగిన అవమానం తర్వాత పాకిస్తాన్ జట్టును బలి పశువులా పిలుస్తున్నారు. అతను తన %శ% హ్యాండిల్‌లో - బలిచ్చేందుకు జంతువులు సిద్ధంగా ఉన్నాయ్' అంటూ రాసుకొచ్చాడు. అయితే, భూమిలో ఏది నాటితే అదే బయటకు వస్తుందని స్పష్టంగా తెలుస్తుంది. పాకిస్థాన్ జట్టును మెరుగుపరిచేందుకు పీసీబీ చేయని ప్రయత్నాలు అంటూ లేవు. విదేశీ కోచ్‌ల నుంచి సైన్యంలో శిక్షణ పొందే వరకు తెగ ప్రయత్నాలు చేసింది. కానీ, చివరికి పీసీబీ మాత్రం ఏమి పొందలేదు? అంటూ దాని అర్థం అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు.

# హలో అమెరికా.. బైబై పాకిస్థాన్!

టీ20 వరల్డ్ కప్ చరిత్రలో అత్యంత నిలకడైన ప్రదర్శనతో సత్తాచాటే జట్టుగా పాకిస్థాన్‌కు మంచి ట్రాక్ రికార్డు ఉంది. 2007 తొలి టీ20 ప్రపంచకప్‌లో రన్నరప్‌గా నిలిచింది.

ఆ తర్వాత 2009లో ఏకంగా ఛాంపియన్‌గా అవతరించింది. 2010, 2012, 2021లో సెమీఫైనల్స్ వరకు వచ్చింది. 2014, 2016 ప్రపంచకప్‌ల్లో సూపర్ 10కు అర్హత సాధించింది. గత 2022 పొట్టి కప్‌లో ట్రోఫీని తృటిలో చేజార్చుకుని మరోసారి రన్నరప్‌గా టోర్నీని ముగించింది. గత మెరుగైన రికార్డులతో పాకిస్థాన్ మరోసారి భారీ అంచనాల మధ్య ఈ టీ20 వరల్డ్ కప్‌లో అడుగుపెట్టింది. అంతకంటే ముందు పాకిస్థాన్ క్రికెట్‌లో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. బాబర్ అజామ్‌కు తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. రిటైర్మెంట్ ప్రకటించిన మహ్మద్ అమీర్, ఇమాద్ వసీమ్‌ను జట్టులోకి తీసుకువచ్చారు. అంతేగాక పాకిస్థాన్ ఆటగాళ్లకు ఫిట్‌నెస్ మెరుగుపర్చడానికి ఆర్మీ శిక్షణ ఇవ్వడం కొసమెరుపు! ఈ తతంగం తర్వాత పాకిస్థాన్ సంచలన ప్రదర్శన చేసిందా అంటే అదీ లేదు. అమెరికాను తక్కువగా అంచనా వేసి కంగుతింది. అనంతరం ఎప్పటిలానే భారత్ చేతిలో చిత్తుగా ఓడింది. కెనడాపై ఓదార్పు విజయం సాధించి సూపర్-8 కోసం దేవుడిపై భారం వేసింది. కానీ వరుణుడు పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చాడు. ప్రతీసారి అదృష్టాన్నీ నమ్ముకుంటే కుదరదని చెప్పేశాడు. 1992 వరల్డ్ కప్‌లో వరుణుడి ద్వారానే పాకిస్థాన్ టైటిల్ గెలిచిన విషయాన్ని క్రికెట్ అభిమానులు అంత ఈజీగా మరిచిపోలేరు. 1992 మెగాటోర్నీలో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో




పాకిస్థాన్ 74 పరుగులకే ఆలౌటైంది. కానీ ఆ మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. అయితే ఆ ఒక్క పాయింట్ పాకిస్థాన్‌కు వరంగా మారింది. సెమీఫైనల్‌కు అర్హత సాధించేలా చేసింది. ఆ తర్వాత సెమీస్, ఫైనల్‌లో గెలిచి పాక్ విజేతగా నిలిచింది. ఈసారి కూడా మరోసారి అలాంటి అద్భుతం జరుగుతుందేమో అని బాబర్ అజామ్ సేన భావించింది.

ఐర్లాండ్ చేతిలో అమెరికా ఓడిపోతుందని, ఆ తర్వాత ఐర్లాండ్‌ను ఓడించి సూపర్-8కు వెళ్లాలని పాకిస్థాన్ కలలు కనింది. కానీ అప్పుడు కాపాడిన వరుణుడు ఈ సారి పాకిస్థాన్‌కు విలన్‌గా మారాడు. అమెరికా-ఐర్లాండ్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో పాక్ టోర్నీ నుంచి గ్రూప్ దశలోనే నిష్క్రమించింది.

# అతడిని వదిలేశారు... కివీస్‌కు తగినశాస్తి: మాజీ క్రికెటర్ ఫైర్

న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది. టీ20 ప్రపంచకప్-2024 సెమీస్ ఫేవరెట్లలో ఒకటైన కివీస్ టీమ్ కనీసం గ్రూప్ దశ దాటకుండానే..

టోర్నీ నుంచి నిష్క్రమించింది.

గ్రూప్ 'సి'లో భాగంగా గురువారం జరిగిన పోరులో వెస్టిండీస్ చేతిలో 13 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఓడిపోయింది. ఫలితంగా 'హ్యాట్రిక్' విజయాలతో కరేబియన్ జట్టు టీ20 ప్రపంచకప్‌లో 'సూపర్-8' దశకు అర్హత సాధించింది. ఈ గెలుపుతో విండీస్ ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

ట్రినిడాడ్ వేదికగా టాస్ నెగ్గిన న్యూజిలాండ్ బౌలింగ్ ఎంచుకోగా... మొదట బ్యాటింగ్‌కు దిగిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. బ్యాటింగ్ ఆర్డర్‌లో బ్రాండన్ కింగ్ (9), చార్లెస్ (0), నికోలస్ పూరన్ (12 బంతుల్లో 17బీ 3 ఫోర్లు), చేజ్ (0), కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ (1) ఇలా ఐదో వరుస బ్యాటర్‌దాకా అంతా చేతులెత్తేశారు.

దీంతో 30 పరుగులకే 5 వికెట్లను కోల్పోయిన ఆతిథ్య జట్టును.. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' షెర్‌ఫెన్ రూథర్‌ఫర్డ్ (39 బంతుల్లో 68 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 6 సిక్స్‌లు) వీరోచిత మెరుపులతో నిలబెట్టాడు. 33 బంతుల్లో ఫిఫ్టీతో అతను తన కెరీర్ బెస్ట్ స్కోరు సాధించాడు. ప్రత్యర్థి బౌలర్లు బౌల్ట్, సౌతీ, ఫెర్గూసన్ తలా 2 వికెట్లు తీశారు.

అనంతరం కష్టమైన లక్ష్యం కాకపోయినా న్యూజిలాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 136 పరుగులకే పరిమితమై ఓడిపోయింది. గ్లెన్ ఫిలిప్స్ (33 బంతుల్లో 40బీ 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించగా, ఫిన్ అలెన్ (23 బంతుల్లో 26బీ 3 ఫోర్లు, 1 సిక్స్), సాన్‌ట్నర్ (12 బంతుల్లో 21 నాటౌట్‌బీ 3 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు.

విండీస్ పేసర్ అల్జారి జోసెఫ్ (4/19), స్పిన్నర్ గుడకేశ్ మోతి (3/25) కివీస్‌ను దెబ్బ తీశారు. ఇక గ్రూప్-సిలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిన కివీస్ ఇంకా పాయింట్ల ఖాతానే తెరువలేదు. మరోవైపు.. ఇదే గ్రూపులో ఉన్న అఫ్గనిస్తాన్ పపువా న్యూగినియాను ఓడించి సూపర్-8 బెర్తును ఖరారు చేసుకుంది.

ఫలితంగా 2021 రన్నరప్ న్యూజిలాండ్ ఈసారి లీగ్ దశ నుంచే ఇంటిముఖం పట్టడం ఖాయమైంది. ఈ నేపథ్యంలో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ మిచెల్ మెక్లెన్‌గన్ కివీస్ బోర్డు తీరుపై ఆగ్రహం వ్యక్తం



చేశాడు. కరేబియన్ దీవుల్లో అద్భుతమైన రికార్డు ఉన్న కొలిన్ మున్రోను వెనక్కి పిలిచి.. టీ20 ప్రపంచకప్-2024 జట్టుకు ఎంపిక చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డాడు.

"కరేబియన్ గడ్డపై టీ20లలో 2146 పరుగులు సాధించిన ఆటగాడిని వాళ్లు పక్కనపెట్టారు. అతడు ఇప్పుడు న్యూజిలాండ్‌లో ఏం చేస్తున్నాడు? అని మాత్రమే మిమ్మల్ని ప్రశ్నించగలను.

నాకు తెలిసి 2014లో బంగ్లాదేశ్‌లోని వరల్డ్‌కప్ తర్వాత ఇదే అత్యంత ప్రపంచకప్ టోర్నీ" అని మిచెల్ మెక్లెన్‌గన్ కివీస్ బోర్డు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈఎస్‌పీక్రిక్‌ఇన్ఫోతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు.

కాగా 37 ఏళ్ల లెఫ్టాండ్ బ్యాటర్ కొలిన్ మున్రో.. కరేబియన్ ప్రీమియర్ లీగ్‌లో గత కొన్నేళ్లుగా ఆడుతున్నాడు. ట్రింబాగో నైట్ రైడర్స్, సెయింట్ లూసియా కింగ్స్‌కు ప్రాతినిథ్యం వహించిన అతడు మొత్తంగా 79 మ్యాచ్‌లలో కలిపి 2353 పరుగులు సాధించాడు. బిగ్‌బాష్ లీగ్, పాకిస్తాన్ సూపర్ సూపర్ లీగ్‌లోనూ పరుగుల వరద పారించాడు. న్యూజిలాండ్ తరఫున మొత్తం 57 వన్డేలు, 65 టీ20లు ఆడిన అతడు ఆయా ఫార్మాట్లలో 1271, 1724 పరుగులు చేశాడు. ఆడిన ఒకే ఒక టెస్టులో 15 రన్స్ సాధించాడు.

ఈ క్రమంలో 2020లో కివీస్ తరఫున ఆఖరి టీ20 ఆడిన మున్రో గత నెలలో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ప్రపంచకప్-2024 ఆరంభానికి ముందే రిటైర్మెంట్ ప్రకటించాడు. కాగా ఈ మెగా టోర్నీకి అమెరికా- వెస్టిండీస్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే.

# ఇదెక్కడి సీడింగ్ రా నాయనా.. రోహిత్ సేనకు ఆటంకంగా ఐసీసీ రూల్

టి20 వరల్డ్ కప్ లో లీగ్ దశ దాదాపుగా ముగింపునకు వచ్చింది. గ్రూప్ - ఏ లో భారత జట్టు అగ్ర స్థానంలో కొనసాగుతోంది. మిగతా స్థానం కోసం అమెరికా, పాక్ పోటీ పడుతున్నాయి.

తదుపరి మ్యాచ్ లు ఫ్లోరిడా లో జరుగుతాయి కాబట్టి, పైగా అక్కడ వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి.. పాక్ కంటే అమెరికా కే సూపర్ %-% 8 కు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి..

గ్రూప్ %-% బీ లో ఆస్ట్రేలియా ఇప్పటికే సూపర్ %-% 8 కు దర్జాగా వెళ్ళిపోయింది. మిగిలిన స్థానం కోసం ఇంగ్లాండ్, స్కాట్లాండ్ పోటీ పడుతున్నాయి. ఒమన్ పై సాధించిన విజయంతో ఇంగ్లాండ్ రేసులోకి వచ్చింది. సూపర్ -8 వెళ్లేందుకు మార్గాన్ని సిద్ధం చేసుకుంటున్నది. ఒక అంచనా ప్రకారం స్కాట్లాండ్ కంటే ఇంగ్లాండ్ కే సూపర్ -8 వెళ్లేందుకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయి.

గ్రూప్ - సీ లో ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సూపర్ -8 కు వెళ్లిపోయాయి.. ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్ పపువా న్యూ గినియా జట్టుతో జరిగిన మ్యాచ్లో ఏకపక్ష విజయాన్ని సాధించింది. దీంతో టి20 క్రికెట్లో తొలిసారిగా ఆఫ్ఘనిస్తాన్ సూపర్ -8 లోకి ఎంట్రీ ఇచ్చింది. మరో వైపు వెస్టిండీస్ కూడా సూపర్ -8 లోకి ప్రవేశించింది. గ్రూప్ %-% డీ లో దక్షిణాఫ్రికా సూపర్ -8 కు వెళ్లిపోయింది. ఈ గ్రూపులో బంగ్లాదేశ్ జట్టుకు తదుపరి దశకు వెళ్లేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ఈ ప్రకారం సూపర్ -8 లో పోటీపడే ఈ 8 జట్లు దాదాపు ఖరారయినట్టే. ఈ ఎనిమిది జట్లను రెండు విభాగాలుగా ఐసీసీ విభజించనుంది. లీగ్ దశలో ఆయా గ్రూపులలో మొదటి స్థానంలో నిలిచిన జట్ల ర్యాంకుల ఆధారంగా ఐసీసీ వేరు చేయడం లేదు.. సీడింగ్ విధానం లో టి20 వరల్డ్ కప్ కంటే ముందే ఐసీసీ వేరు చేసింది. సూపర్ -8 లో ఎలాంటి జట్లు ఉంటే ఆట రక్తి కడుతుందో.. ముందుగానే ఐసీసీ నిర్ణయించింది. అందువల్ల భారత జట్టు బలమైన ప్రత్యర్థులతో పోటీ పడాల్సి ఉంటుంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం గ్రూప్ ఫలితాలతో సంబంధం లేకుండా ముందుగానే ప్రతిభావంతమైన జట్లతో ఐసీసీ సూపర్ -8 ను రెండు గ్రూపులుగా విభజించింది. తదుపరి దశ కూడా మరింత ఆసక్తికరంగా జరిగేందుకు పలు జట్లను ముందుగానే అంచనా వేసింది. షెడ్యూల్ కూడా నిర్ణయించింది. గ్రూప్ వన్ లో భారత్ , ఆస్ట్రేలియా , న్యూజిలాండ్ , శ్రీలంక(ఈ జట్లు లీగ్ దశలోనే ఇంటికి వెళ్ళాయి) ను నిర్ణయించింది. గ్రూప్ -2 లో పాక్/ అమెరికా , ఇంగ్లాండ్ , వెస్టిండీస్, సౌత్ ఆఫ్రికా ను ఎంపిక చేసింది.



ఐసీసీ తలచింది ఒకటైతే.. లీగ్ దశలో మరొకటి జరిగింది.. గ్రూప్ - 1 లో %జ%1 గా ఉంటుందని భావించిన న్యూజిలాండ్ జట్టు, %ఔ%2 గా భావించిన శ్రీలంక జట్టు లీగ్ దశలోనే ఇంటికి వెళ్లిపోయాయి. ఆ జట్ల స్థానంలో అర్హత సాధించిన ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ (అంచనా ఉంది) తో భారత్ సూపర్ -8 లో పోటీ పడాల్సి ఉంటుంది.. లీగ్ దశలో గ్రూప్ టేబుల్ ఫలితాల ఆధారంగా సూపర్ -8 టోర్నీ నిర్వహిస్తే ఆస్ట్రేలియాతో భారత్ ఢీ కొనాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ సీడింగ్ వల్ల ఆస్ట్రేలియా తో భారత్ పోటీ పడాల్సి ఉంటుంది.. ఇక ఆఫ్ఘనిస్తాన్ సూపర్ -8 లో భారత జట్టుతో తలపడాల్సి ఉంది.

# ఉగాండాపై 9 వికెట్ల తేడాతో కివీస్ విక్టరీ

ట్రినిడాడ్: టీ20 వరల్డ్‌కప్‌లో న్యూజిలాండ్ ఫస్ట్ విక్టరీ కొట్టింది. ఉగాండాతో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఉగాండా 18.4 ఓవర్లలో 40 రన్స్ మాత్రమే చేసి ఆలౌటైంది. కివీస్ బౌలర్లలో బౌల్ట్, సాంట్నర్, రవీంద్ర రెండేసి వికెట్లు తీసుకున్నారు. టిమ్ సౌథీ ఖాతాలో మూడు వికెట్లు పడ్డాయి. ఆరంభంలో బౌల్ట్, సౌథీలు.. ఉగాండా టాప్ ఆర్డర్‌ను ముప్పుతిప్పలు పెట్టారు. 41 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని న్యూజిలాండ్ కేవలం 5.2 బంతుల్లోనే అందుకున్నది. ఓపెనర్ డేవాన్ కాన్వే 15 బంతుల్లో 22 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచుల్లో ఓడిన న్యూజిలాండ్ సూపర్8కు అర్హత సాధించలేకపోయింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**